


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 23, జూన్ 2026 | 16 పేజీలు



# ప్రతి ఓటును కాపాడాలి..

బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలి: మీనాక్షి నటరాజన్

ఓటు హక్కుపై దాడిని కాంగ్రెస్ తిప్పికొడుతుంది..

ఎస్ఐఆర్ ప్రక్రియలో నిరక్ష్యం వద్దు.. ఇంటింటికీ వెళ్లాలి..

ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే కుట్రలకు అడ్డుకట్ట వేయాలి..

అనుకూల ఓట్లను ఉంచి, ఇతర ఓట్లను తొలగించే యత్నం..

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ తీలితి అవగాహన, శిక్షణ సదస్సులో టీపీసీసీ చీఫ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్

హన్మకొండ బ్యూరో.జూన్ 22.ప్రభాత వార్త. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం హంటర్ రోడ్డులోని డీ కన్వెన్షన్ హాల్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అవగాహన సదస్సు, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై బూత్ లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

2లో



పెలుసు ఎముకలు.. ఉక్కు సంకల్పం..!

# రికార్డుల పుటల్లో కౌశిక్

ఎముకల వ్యాధిని ఓడించిన పట్టుదల..

నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

ట్రిపుల్ ఐటీ బాసర విద్యార్థి, కాటారం వాసి కౌశిక్ అరుదైన ఘనత..

కాటారం, జూన్ 22, ప్రభాతవార్త

శారీరక పరిమితులు విజయానికి ఎన్నడూ అడ్డంకులు కావని నిరూపిస్తూ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రానికి చెందిన విద్యార్థి చీమల కౌశిక్ అరుదైన ఘనతను సాధించాడు. పుట్టుకతోనే బ్రిటిల్ బోన్ డిసీజ్ (పెలుసు ఎముకల వ్యాధి) అనే తీవ్రమైన శారీరక సమస్యతో బాధపడుతున్నప్పటికీ, అసాధారణ ఆత్మ విశ్వాసం, పట్టుదలతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నాడు. కౌశిక్ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాటారంలో 10వ తరగతి చదివి, మంచి మార్కులతో ఉత్తీర్ణు డయ్యాడు. ఆపై తన ప్రతిభతో ప్రతిష్టాత్మకమైన ఐఐఐటి బాసరలో సీటు సాధించాడు.



హన్మకొండ బ్యూరో. ప్రభాత వార్త: బీఆర్ఎస్ పాలనలో పేద ప్రజలను చూసుకుంటే.. కాంగ్రెస్ నేతలు పెద్దలను చూసుకుంటున్నారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు.

ఇందిరమ్మ రాజ్యం అంటే

# ఇంటింటా సంక్షోభమే..

కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు...

రైతుల సమస్యలపై రేవంత్ సర్కార్‌ను నిలదీసిన కేటీఆర్...

హామీలు అమలు కాలేదంటూ కాంగ్రెస్‌పై ఆరోపణలు..

బీఆర్ఎస్‌కు ప్రజాదరణ పెరిగింది అన్న కేటీఆర్..

2లో

సోమవారం మడికొండలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్, సోషల్ మీడియా శిక్షణా తరగతుల కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. తెలంగాణలో రాజకీయం దిగజారిపోయిందని వ్యాఖ్యానించారు.

# భూపాలపల్లిలో ఘోరం..

బొగ్గు లారీ ఢీకొని ఆర్టీఓ వెంకన్న దుర్మరణం..

ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్..?

పోలీసుల అదుపులో లారీ డ్రైవర్...

గతంలో కెటిపిపి చెల్పూర్‌లో ఏఈ గా పనిచేసిన వెంకన్న...

వెంకన్న స్వస్థలం మహబూబాబాద్ జిల్లా మరిపెడ

2లో

జయశంకర్ భూపాలపల్లి, జూన్ 22, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం రవాణా శాఖలో తీవ్ర విషాదాన్ని నింపింది. విధి నిర్వహణలో ఉన్న జిల్లా రవాణా శాఖ అధికారి (ఆర్టీఓ) మాల్లోజు వెంకన్న, అజాగ్రత్తగా వాహనం నడిపిన లారీ డ్రైవర్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. ఫోన్‌లో మాట్లాడుతూ లారీని వేగంగా నడపడం వల్లే ఈ దుర్ఘటన చోటు చేసుకుందని తెలుస్తోంది.





# భూపాలపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం...

### బొగ్గు లారీ ఢీకొని ఆర్టీఓ వెంకన్న దుర్మరణం..

### ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదంకు కారణమైన లారీ డ్రైవర్..?

### పోలీసుల అదుపులో లారీ డ్రైవర్...

### గతంలో కెటిపిపి చెల్పూర్‌లో ఏఈ గా పనిచేసిన వెంకన్న...

### వెంకన్న స్వస్థలం మహబూబాబాద్ జిల్లా మరిపెడ

**జయశంకర్ భూపాలపల్లి, జూన్ 22, ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం రవాణా శాఖలో తీవ్ర విషాదాన్ని నింపింది. విధి నిర్వహణలో ఉన్న జిల్లా రవాణా శాఖ అధికారి (ఆర్టీఓ) మాల్లోజు వెంకన్న, అజాగ్రత్తగా వాహనం నడిపిన లారీ డ్రైవర్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. ఫోన్‌లో మాట్లాడుతూ లారీని వేగంగా నడపడం వల్లే ఈ దుర్ఘటన చోటు చేసుకుందని తెలుస్తోంది.

### ప్రమాదం జరిగిన తీరు

సోమవారం నాడు జరిగిన ఈ దుర్ఘటన స్థానికంగా కలకలం రేపింది. తాడిచెర్ల ఓపెన్‌కాస్ట్ నుంచి చెల్పూర్ జెన్కోకు బొగ్గు లోడ్‌తో వెళ్తున్న లారీ (టీఎస్ 22 టీ 2687), చెల్పూర్ ఆర్టీఓ కార్యాలయం ముందు బీభత్సం సృష్టించింది. ఆ సమయంలో ఆర్టీఓ వెంకన్న కార్యాలయం ముందు ఒక హార్వెస్టర్‌ను సీజ్ చేసి, దానిని కార్యాలయం లోపలికి పంపిస్తున్నారు. ఇదే సమయంలో లారీ డ్రైవర్ ఫోన్‌లో మాట్లాడుతూ.. వాహనంపై నియంత్రణ కోల్పోయి పక్కనే ఉన్న వెంకన్నపై నుంచి వెళ్ళినట్లు ప్రత్యక్ష సాక్షులు



తెలిపారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వెంకన్న అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్ కు తరలించారు. నిందితుడైన లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

### అధికారిగా బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే...

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మల్లోజు వెంకన్న, ఈ ఏడాది జూలై 4వ తేదీనే భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు జగిత్యాలలో పనిచేసిన ఆయన, ఈ నెలలో జిల్లాకు బదిలీపై వచ్చారు. విధుల్లో చేరిన కొద్ది రోజుల్లోనే తనదైన ముద్ర వేసుకున్న ఆయన, ఇలా అకాల మరణం చెందడం తోటి అధికారులను, సిబ్బందిని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. గతంలో ఆయన కెటిపిపి (చెల్పూర్)లో ఏఈగా పని చేసిన అనుభవం ఉండటంతో, ఇక్కడి పరిస్థితులపై ఆయనకు పూర్తి అవగాహన ఉంది. ఆయన జిల్లా రవాణా శాఖను సమర్థవంతంగా నడిపిస్తారని అందరూ ఆశించారు.

### తీరని శోకంలో కుటుంబం...

వెంకన్న మృతితో ఆయన స్వస్థలమైన మహబూబాబాద్ జిల్లా మరిపెడలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు మరియు ఒక కుమారుడు ఉన్నారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న వెంకన్న ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనపై కలెక్టర్ రాహుల్ శర్మ, రవాణా శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. నిత్యం రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టే అధికారియే రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం పట్ల స్థానికులు తీవ్ర వేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### స్పందించిన సీఎం...

జయశంకర్ భూపాలపల్లి ఆర్టీఓ మల్లోజు వెంకన్న బొగ్గు లారీ ఢీకొని మృతి చెందడంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆర్టీఓ వెంకన్న ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వెంకన్న కుటుంబంకు ప్రభుత్వం నుండి అందాల్సిన పరిహారం వెంటనే అందజేస్తామన్నారు.

# ప్రతి ఓటును కాపాడాలి..

### బీఎల్‌ఏలు అప్రమత్తంగా ఉండాలి:

### మీనాక్షి నటరాజన్ఓటు హక్కుపై దాడిని కాంగ్రెస్ తిప్పికొడుతుంది..

### ఎస్ఐఆర్ ప్రక్రియలో నిరక్ష్యంల్లో వద్దు.. ఇంటింటికీ వెళ్లాలి..

### ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే కుట్రలకు అడ్డుకట్ట వేయాలి..

### అనుకూల ఓట్లను ఉంచి, ఇతర ఓట్లను తొలగించే యత్నం..

### వరంగల్ పశ్చిమ నియోజకవర్గ తీలితి అవగాహన, శిక్షణ సదస్సులో టీపీసీసీ చీఫ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్

**హన్మకొండ బ్యూరో.జూన్ 22.ప్రభాత వార్త.** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం హంటర్ రోడ్డులోని డీ కన్వెన్షన్ హాల్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అవగాహన సదస్సు, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై బూత్ లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం టీపీసీసీ అధ్యక్షుడు పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తర్వాత నిర్వహించిన బీఎల్‌ఏల శిక్షణా సదస్సులో పాల్గొని ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, పార్టీ కార్యకర్తల బాధ్యతలపై నేతలకు మార్గనిర్దేశం చేశారు.సదస్సులో మాట్లాడిన టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వరంగల్ నగరంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లపై ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని అన్నారు. ఎస్ఐఆర్ పేరుతో అర్హత కలిగిన ఓటర్ల పేర్లను జాబితాల నుంచి తొలగించే ప్రయత్నాలు






జరుగుతున్నాయని ఆరోపించారు. గతంలో కూడా ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాలు జరిగినప్పటికీ, ప్రస్తుతం అమలు చేస్తున్న విధానంలో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభావంతో ఎన్నికల సంఘం పనిచేస్తోందని ఆరోపించిన మహేష్ కుమార్ గౌడ్, ముస్లింలు, ఎస్సీలు, ఎస్టీలు, గిరిజన వర్గాలకు చెందిన ఓటర్ల పేర్లను లక్ష్యంగా చేసుకుని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ఓటర్ల జాబితా సవరణల కారణంగా ప్రతిపక్ష పార్టీలకు నష్టం జరిగిన ఉదాహరణలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజల ఆగ్రహం ముందు ఎంతటి నాయకులైనా నిలబడలేరని, ప్రజాస్వామ్య విలువలను కాపాడే బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉందని అన్నారు. ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కొనసాగుతున్న బీఎల్‌ఏ2 ఎస్ఐఆర్ ప్రక్రియను అత్యంత అప్రమత్తంగా నిర్వహించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏలు క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా పేదలు, అట్టడుగు వర్గాల ప్రజలు ఈ ప్రక్రియలో నష్టపోయే అవకాశం ఉన్నందున వారికి పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి ఓటు ప్రజాస్వామ్య భవిష్యత్తును నిర్ణయించే శక్తిగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియను ఉపయోగించి కొన్ని వర్గాల ఓట్లను నిలుపుకొని, మరికొన్ని వర్గాల ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మీనాక్షి నటరాజన్ ఆరోపించారు. ఇప్పటికే ఈ విధానం అమలైన కొన్ని రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో ఓటర్ల పేర్లు జాబితాల నుంచి తొలగించబడ్డాయని పేర్కొన్నారు. ఓటరు నమోదు ప్రక్రియపై నిరక్ష్యంల్లో ప్రదర్శిస్తే భవిష్యత్తులో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో మాత్రమే స్పందించడం కాకుండా ముందుగానే ఓటర్లను అప్రమత్తం చేయాలని సూచించారు."రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందనే కారణంతో నిరక్ష్యంల్లో చేయకూడదు. ప్రతి బూత్ స్థాయి నాయకుడు, ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలి. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షి ంచడం పార్టీ కార్యకర్తల బాధ్యత" అని ఆమె స్పష్టం చేశారు. తన రాజ్యసభ సభ్యత్వానికి సంబంధించిన అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థపై అనేక రకాల ఒత్తిళ్లు పెరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. రాజకీయ లబ్ధి కోసం ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఏ సదస్సు ఇన్‌చార్జ్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు రియాజ్, కుసుమ్ పాషా, డీసీసీ అధ్యక్షులు వెంకట్రామ్ రెడ్డి, అయూబ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు దుద్దిళ్ల శ్రీనివాస్, నామిండ్ల శ్రీనివాస్, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈవీ శ్రీనివాస్ రావు, ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్



## ఇందిరమ్మ రాజ్యం అంటే

# ఇంటింటా సంక్షోభమే..

### కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు...

### రైతుల సమస్యలపై రేవంత్ సర్కార్‌ను నిలదీసిన కేటీఆర్...

### హామీలు అమలు కాలేదంటూ కాంగ్రెస్‌పై ఆరోపణలు....

### బీఆర్ఎస్‌కు ప్రజాదరణ పెరిగింది అన్న కేటీఆర్....

**హన్మకొండ బ్యూరో.జూన్ 22. ప్రభాత వార్త:** బీఆర్ఎస్ పాలనలో పేద ప్రజలను చూసుకుంటే.. కాంగ్రెస్ నేతలు పెద్దలను చూసుకుంటున్నారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. సోమవారం మడికొండలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్, సోషల్ మీడియా శిక్షణా తరగతుల కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. తెలంగాణలో రాజకీయం దిగజారిపోయిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చెప్పిన అబద్ధాలను నమ్మి.. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టంకట్టారన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా సంక్షోభమని విమర్శించారు. రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని.. పంటల కొనుగోలు విషయంలో రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి రెండున్నరేళ్లు అయ్యిందని.. అయినా ప్రజల మమకారం పోలేదని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రమంతటా గులాబీ జెండా రెపరెపలే కనిపిస్తున్నాయన్నారు. 'అధికారం ఎవరికీ శాశ్వతం కాదు.. అధికారం మనకు మాత్రమే సొత్తు అనుకోవద్దు. ప్రజలకు మేలు చేస్తారేమో అని ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు' అని చెప్పారు. దేశం మొత్తం కాంగ్రెస్ అనే దరిద్రాన్ని వదిలించుకుందని.. కానీ 420 హామీలు ఇవ్వడంతో తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. మూడు నెలల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని గుర్తుచేశారు. బాండ్ పేపర్లు ఇచ్చి, పథకాల వరద పారిస్తామన్నారని తెలిపారు. సీఎం రేవంత్ నోరు తెరిస్తే బూతుల బురద తప్ప... అభివృద్ధి ఏమీ లేదని మండిపడ్డారు. కండలు తిరిగిన ఉస్తాదు అయినా మూడు నెలల్లోనే పిల్లలను పుట్టిస్తారా అని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. మూడు నెలల్లోనే పిల్లలు పుట్టరని తెలుసని, కానీ 30 నెలల్లో పుట్టకపోతే ఏమనాలని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పాలనలో బూతుల మోతలు, పచ్చి అబద్ధాలు తప్ప ఏమీ లేవని మాజీ మంత్రి విమర్శించారు. ఢిల్లీ చేతుల్లో పాలన పెడితే నష్టం తప్పదని మొదటినుంచీ చెబుతున్నామని అన్నారు. వంద సార్లు ఢిల్లీకి పోయిన సీఎం రేవంత్.. రాష్ట్రానికి వంద పైసలైనా తెచ్చారా అని ప్రశ్నించారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే.. డబ్బుల సంచులన్నీ ఢిల్లీకి పంపిస్తున్నారని ఆరోపించారు. రైతుబంధు ఎగొట్టి, యూరియా కోసం లైన్‌లలో నిలబడే పరిస్థితికి రైతులను తీసుకొచ్చారన్నారు. 30 నెలల్లో వినాశనం జరిగిందని.. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.



# అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలి

**నల్లబెల్లి, జూన్ 22, ప్రభాతవార్త**

కార్పొరేట్ పాఠశాలల పేరుతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజుల వసూలు చేయడాన్ని ప్రభుత్వం వెంటనే నియంత్రించాలని కోరుతూ స్థానిక పోస్ట్ ఆఫీస్ ద్వారా జిల్లా కలెక్టర్కు వివిధ సంఘాల నాయకులు రిజిస్టర్ పోస్టు లో వినతి పత్రాన్ని సోమవారం పంపించారు. ఈ సందర్భంగా తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి భట్టు సాంబయ్య, ఎమ్మార్పీఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షులు పరికి రత్నం మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో అధికంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధిక ఫీజులు వసూలు చేయడం చట్ట విరుద్ధమని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇలాంటి దోపిడీకి పాల్పడడం శోచనీయమన్నారు. ఈ దోపిడీ విధానాన్నికి స్వస్తి చెప్పేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో విద్యా విభాగంలో అనుభవజ్ఞులైన మేధావులను ఒక కమిటీ వేసి వాటి ద్వారా వివరాలను సేకరించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజుల విషయంలో ఒక నిర్దిష్టమైన అన్ని ప్రైవేట్ పాఠశాలలకు ఒకే రకమైన ఫీజులను నిర్ణయించాలని వారు కోరారు. ప్రతి ప్రవేట్ పాఠశాలలో నోటీసు బోర్డుల పైన ఫీజుల వివరాలను తరగతిల వారీగా డిస్ప్లే చేయాలని వారు డిమాండ్ చేశారు. పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ ఏకరూప దుస్తులను ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం విక్రయించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ సమస్యపై తక్షణమే స్పందించి ప్రవేటు పాఠశాలల అధిక ఫీజుల వసూలు దోపిడీని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమకారులు ప్రజాసంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు కుల సంఘాలు ముక్తకంఠంతో ఈ దోపిడీని ఖండించి రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని చేపట్టాలని వారు కోరారు. ఇప్పటికైనా ప్రతి జిల్లా కలెక్టర్లు ఈ ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజుల వసూళ్ల దందాపై ప్రత్యేక దృష్టి పెట్టి సామాన్య ప్రజలకు నాణ్యమైన విద్యను అందించే విధంగా ఆర్థిక భారం పడకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోడూరి సిద్దు, వాంకార్ అరుణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**దుగ్గొండి, జూన్ 22, ప్రభాతవార్త**

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం ఆదర్శవాణి పాఠశాలలో సోమవారం దుగ్గొండి పోలీసుల ఆధ్వర్యంలో మారక ద్రవ్యాల అవగాహన వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తుపదార్థాల అక్రమ రవాణా విక్రయాలపై ప్రజలు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలన్నారు. విద్యార్థులతో పాటు బస్సు డ్రైవర్‌లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమలో పాఠశాల ఛైర్మన్ రవి, పోలీసులు రంజిత్, అశోక్, రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో పెంకుటిల్లు దగ్ధం

**దుగ్గొండి, జూన్ 22, ప్రభాతవార్త**



విద్యుద్ఘాతంతో పెంకుటిల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని వెంకటాపురం గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన మునుకుంట్ల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి పెంకుటిల్లు ఒకేసారి గాలి రావడంతో వైర్లు ఒకదానికొకటి తగిలి మంటలు లేచాయన్నారు. ఇంట్లో ఉన్న వస్తువులు, బట్టలు, కాలిపోయాయన్నారు. చుట్టుపక్కల వారు వచ్చేసారికి పూర్తి కాలిపోయాయన్నారు. వెంటనే నర్సంపేట ఫైరింజన్‌కు సమాచారం ఇవ్వడంతో ఫైరింజన్ వచ్చి మంటలు ఆర్పాయన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**నల్లబెల్లి, జూన్ 22, ప్రభాతవార్త**



రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మాలోతు చరణ్ సింగ్ పేర్కొన్నారు. మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన గాదె అనిత మల్లారెడ్డిలకు ఇటీవల నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఆ ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసుకుని గృహప్రవేశ కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోతు చరణ్ సింగ్ నూతన గృహాన్ని ప్రారంభించారు. అనంతరం గృహప్రవేశ కార్యక్రమాన్ని చేపట్టారు. లబ్ధిదారులైన దంపతులకు చరణ్ సింగ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆశీస్సులతో రుద్రగూడెం గ్రామంలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు రాబోతున్నాయి. అన్ని వర్గాల ప్రజలకు అవకాశం కల్పించేందుకు కృషి చేస్తామని అర్హులైన ప్రతిపేద కుటుంబానికి రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రతి పేదవాడి సొంతింటి కలలు నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కందుల లక్ష్మి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజ్మీర తిరుపతి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గంధం కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లకిడి శివాజీ, మాజీ ఉపసర్పంచ్ బైకని శివకోటి, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గద్దల సురేష్, పార్టీ సీనియర్ నాయకులు రఘుసాల హనుమంత్, వక్కల బాలరాజు, అజ్మీర రాజేందర్, గాదె మహేందర్, అజ్మీర రాజు, వక్కల రమేష్, బ్రహ్మంతోపాటు గ్రామ నాయకుల స్థానికులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ;;**

వెంకటాపూర్ మండల కేంద్రంలో పోలీసులు సోమవారం వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో గంజాయి తరలిస్తున్న ఇద్దరి వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై చల్ల రాజు తెలిపారు. ములుగు మండల కేంద్రానికి చెందిన కుడుముల సన్నీ అతని స్నేహితుడైన మదనపల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలునితో కలిసి మహారాష్ట్రలోని నాగపూర్ నుండి గంజాయిని తీసుకొచ్చి ములుగు పరిసర ప్రాంతాల్లో సరఫరా చేస్తూ పోలీసులు తాళ్లపాడు సెంటర్ లో తనిఖీ చేస్తున్న క్రమంలో పట్టుబడినట్లు ఎస్సై వివరించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు పేర్కొన్నారు. వారి వద్ద నుండి సుమారు 160 గ్రాముల గంజాయి దాని విలువ సుమారు 8000 రూపాయలు ఉంటుందని ఎస్ఐ అన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

# కమీషనర్ సాబ్ జర దేకో..

**నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త**



పట్టణంలోని వరంగల్ రోడ్డు ప్రధాన రహదారి పక్కనే ఓ ప్రైవేటు నర్సింగ్‌హోమ్ భవన నిర్మాణం చూస్తుండగానే అంతస్తు లేస్తుంది. ఇట్టి నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని తెలిసినప్పటికి మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేస్తున్నారు. పట్టణ పరిధిలో పేదవాడు ఇంటి నిర్మాణం చేసుకుంటే అన్ని అనుమతులు ఉన్నాయా అని పరిశీలించే అధికారులు నిత్యం వస్తు పోయే దారిలో అంతస్తుల భవనం కనపడుతున్నప్పటికి ఈ భవన నిర్మాణంపై ఫిర్యాదులు వచ్చినప్పటికి ఎలాంటి చర్యలు చేపట్టక పోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో అని పలువురు ప్రశ్నిస్తున్నారు. వరంగల్ రోడ్డులోని జననీ నర్సింగ్ హెమ్‌కు చెందిన భవనాన్ని మొదట గృహ నిర్మాణం కోసం జీప్లస్ వన్ కోసం అనుమతి తీసుకున్నారు. దీనిలోనే నర్సింగ్‌హోమ్‌ను నిర్మిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రెసిడెన్షియల్ పర్పస్‌లోనే నామమాత్రపు ఇంటి పన్ను చెల్లిస్తున్నారు. తర్వాత దీనిని నాన్ రెసిడెన్షియల్‌గా మార్చారు. ప్రస్తుతం ఈ ఇంటిపైన్నే మరో రెండు అంతస్తులు కట్టారు. కాని జీప్లస్ వన్‌కు మాత్రమే పన్ను చెల్లిస్తున్నారు. ఇట్టి విషయమై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు రావడంతో వారం రోజుల్లో సమాదానం ఇవ్వాలని సదరు బిల్డింగ్ యజమానికి నోటిసులు పంపారు. నోటీసులు పంపి నెల రోజులు గడుస్తున్నప్పటికి ఇంటి యజమాని నుంచి ఎలాంటి సమాదానం రాలేదు. ఇట్టి విషయమై మున్సిపల్ కమీషనర్‌తో పాటు టౌన్ ప్లానింగ్ అధికారులు సైతం ఏమాత్రం పట్టించుకోక పోవడంతో పలు విమర్శలు వస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం వలన మున్సిపాలిటికి లక్షల్లో ఆదాయం నష్టం వస్తుందని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఇట్టి అక్రమ భవన నిర్మాణంపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఇదిలా ఉండగా మున్సిపల్ కమీషనర్ కాటం భాస్కర్ మాత్రం జనని నర్సింగ్ హోమ్ భవన నిర్మాణానికి సంబందించిన కాగితాలు తీసుకురావాలని నోటీసులు ఇచ్చామని ఇప్పటి వరకు ఎలాంటి డాక్యుమెంట్లు ఇవ్వలేదని తెలిపారు. మరోసారి నోటీసులు ఇచ్చి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు

**చెన్నారావుపేట, జూన్ 22, ప్రభాతవార్త**



చెన్నారావుపేట గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి పేర్కొన్నారు. ఇటీవలే మండల కేంద్రంలో వరుస దొంగతనాలు జరగడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఇదే కాకుండా తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రజల రక్షణ నిమిత్తం ప్రధాన కూడళ్లల్లో రోడ్లవెంట సీసీ కెమెరాలు, ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఇందుకు పోలీసులు సైతం తగిన ఆధారాలు లభిస్తాయన్నారు.

# అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నల్లబెల్లి, జూన్ 22, ప్రభాతవార్త**



విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి కష్టపడి ఇష్టంగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించే వైపు అడుగులు వేయాలని స్థానిక ఎస్సై సాయి ప్రసన్నకుమార్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి హై స్కూల్‌లో స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ మాట్లాడుతూ బాల్య దశ నుండే విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలతో పాటు సమాజంలో నడవడికలను తప్పనిసరిగా తూచా తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు. గుట్కా గంజాయి పాన్ మసాలా లాంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు ఆకర్షితులై తమ అమూల్యమైన జీవితాన్ని కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు క్రీడలపై ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి కష్టపడి ఇష్టంగా చదువుకున్నట్లయితే వారు ఎంచుకున్న లక్ష్య సాధనను సునాయాసంగా అధికమిస్తారని ఆయన పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి డ్రగ్స్ రహిత సమాజం కోసం సైనికుడిలా ముందుకు సాగాలని ఆయన సూచించారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం అందించి తగు రక్షణ పొందాలని అవగాహన కల్పించారు. అనంతరం డ్రగ్స్ రహిత సమాజ సోల్జర్స్ అనే సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేసి విద్యార్థులను ఫోటో ఫోజు ఇచ్చే విధంగా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం విద్యార్థులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి, కరస్పాండెంట్ మరియాదాస్, పోలీస్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

**ప్రతి ఇంటికి దోమతెరలు పంపిణీ చేయాలి**

**టీపీఎఫ్ డిమాండ్**

పలిమెల, జూన్ 22,ప్రభాత వార్త :

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మారుమూల పలిమెల మండల పరిధిలో గోదావరి సరిహద్దు గ్రామాల్లో వర్షాకాలం నేపథ్యంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్ చేశారు. ఆదివారం పలిమెలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదని, రానున్న రోజుల్లో వర్షాలు ప్రారంభమైతే గ్రామాల్లోని వీధులు, గుంతల్లో



మురుగునీరు నిల్వ ఉండే అవకాశం ఉందన్నారు. దీనివల్ల దోమల బెడద పెరిగి మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మారుమూల గ్రామాల ప్రజలను దోమల కాటు నుంచి రక్షి   ంచేందుకు ప్రభుత్వం ప్రతి ఇంటికి రెండు నుంచి మూడు దోమతెరలను ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. అలాగే గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ నిర్వహించడం, మురుగునీరు నిల్వ ఉండకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. సరిహద్దు గ్రామాల్లో వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ముందస్తుగా వైద్య శిబిరాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. వర్షాలు పూర్తిస్థాయిలో ప్రారంభమయ్యేలోపు ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టకపోతే జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పలిమెల మండల ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని పీక కిరణ్ కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ దాసరి రమేష్, కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు అయితే బాపు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు దారకొండ సూర్యశంకర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## అనుమతి లేకుండా వెళ్తున్న ఓవర్‌లోడ్ లారీలను నియంత్రించాలి..!

**జిల్లా పంచాయితీ అధికారినికి వార్డు మెంబర్ల వినతి...**

మహాదేవపూర్, జూన్ 22, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం పలుగుల గ్రామంలో ఓవర్‌లోడ్ ఇసుక లారీలు అనుమతి లేకుండా అక్రమంగా ఇళ్ల మధ్యలోంచి వెళ్తున్నాయని, అట్టి లారీలను నియంత్రించి చర్యలు తీసుకోవాలని పలుగుల గ్రామ వార్డుమెంబర్లు రాగం వెంకటమ్మ, కొట్టె రాజయ్య, జిల్లాల సంతోష్, నిట్టురి రమేష్, నిట్టురి రమాదేవి రమేష్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం జిల్లా పంచాయితీ అధికారిని శ్రీలతను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో గెలిచిన పాలకవర్గం కోరం తీర్మాణం లేకుండా, కోరంకు తెలియకుండా అక్రమంగా సర్పంచ్, ఉపసర్పంచ్‌లు బాధ్యత లేకుండా గ్రామస్థుల ఇళ్ల మధ్యలోంచి అంతర్గత సీసీ రోడ్ల మీద నుండి లారీలను నడిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా సీసీ రోడ్లు దెబ్బతినడంతో పాటు ప్రమాద పరిస్థితులు ఎదురవుతున్నాయని వాపోయారు. క్వారీ యజమానితో కుమ్మక్కై అక్రమంగా కాంటాలను కూడా నడిపిస్తున్నారన్నారు. వీటితో పాటు రైతుల భూములకు టీజీఎండీసీ ఎకరానికి రూ.50వేలు కౌలు ఇస్తుండగా.. కేవలం రూ.25వేలు మాత్రమే ఇస్తూ రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. లోడ్ పేరుతో కూడా ఒక్కో లారీకి రూ.1500 నుండి రూ.2500 వరకు వసూలు చేస్తున్నారన్నారు. ఈ విషయంలో వెంటనే చొరవ చూపి సంబంధిత క్వారీ యజమానిపై చర్యలు తీసుకొని అక్రమంగా నడిచే కాంటాలను సీజ్ చేసి లారీల రవాణాను నిలిపివేయాలని వారు వినతి పత్రంలో కోరారు. దీనిపై జిల్లా పంచాయితీ అధికారిని శ్రీలత స్పందించి పర్తి స్థాయిలో విచారణ అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు వివరించారు.

## పంచాయతీ కార్యదర్శులను నియమించండి

**అటవీ గ్రామాల ప్రజల సమస్యలపై దృష్టి సారించండి**

**మాజీ సర్పంచ్ జవ్వాజి తిరుపతి గతంలో**

**వార్తలో పలుమార్లు కథనాలు..**

**ఈసారైనా స్పందిస్తారా?**



పలిమెల,జూన్ 22, ప్రభాత వార్త :

మండలంలో నెలకొన్న పరిపాలనాపరమైన శూన్యతపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని పలిమెల మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి కోరారు. మండలంలోని ఏడు గ్రామ పంచాయతీలకు తక్షణమే పంచాయతీ కార్యదర్శులతో పాటు, మండల పంచాయతీ అధికారిని (ఎంపీవో) నియమించి ప్రజల కష్టాలను తీర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇబ్బందులు పడుతున్న సర్పంచులు, ప్రజలు....మండలంలో గ్రామపంచాయతీలకు పూర్తిస్థాయిలో కార్యదర్శులు లేకపోవడంతో పాలనాపరమైన పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన కనీస సేవలు, ధృవీకరణ పత్రాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే అభివృద్ధి పనులు ముందుకు సాగక, ప్రజలకు సమాధానం చెప్పుకోలేక సర్పంచులు సైతం తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. అటవీ గ్రామాల గోస పట్టించుకోండి...మారుమూల అటవీ గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జవ్వాజి తిరుపతి అన్నారు . కనీస సదుపాయాలు, పాలనా సేవలు అందక అడవి బిడ్డలు తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి వారికి భరోసా కల్పించాలని అయన కోరారు.

**వార్త కథనాలకు ఈసారైనా యంత్రాంగం కదులుతుందా?....**

పలిమెల మండలంలో నెలకొన్న ఈ తీవ్రమైన సమస్యపై ప్రజాపక్షాన నిలుస్తూ ఖివార్తఖి దినపత్రికలో గతంలో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. అయినప్పటికీ సంబంధిత శాఖల అధికారులు, యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఏమాత్రం పట్టించుకోలేదు. కనీసం ఈసారైనా జిల్లా కలెక్టర్ గారు ఈ సమస్యపై స్పందించి, తక్షణమే అధికారులను నియమించి పలిమెల మండల ప్రజలను ఆదుకుంటారని సర్వత్రా వేచిచూస్తున్నారు.

## మహాముత్తారంలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహ నిర్మాణ ముగ్గు కార్యక్రమం

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో**

**లబ్ధిదారుల ఇళ్ల వద్ద ప్రత్యేక పూజలు**

మహాముత్తారం, జూన్ 22, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో భాగంగా సోమవారం మండల కేంద్రంలో లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ స్థలాల వద్ద గృహ నిర్మాణ ముగ్గు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో శాస్త్రోక్తంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండగొర్ల బాపు హాజరై, లబ్ధిదారుల సమక్షంలో ముగ్గులు వేసి నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక శ్రద్ధ వహిస్తు న్నారని ఆయన పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వ యంతో పనిచేసి ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని కోరారు. లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి, మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, మండల యూత్ ఉపాధ్యక్షుడు కొండగొర్ల అశోక్, గ్రామ యూత్ అధ్యక్షుడు మాడెం ప్రసాద్, సీనియర్ నాయకులు కొండ రామచంద్రంతో పాటు ప్రభుత్వ యంత్రాంగం తరఫున హౌసింగ్ ఏఈ చందన, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, కారోబార్ షఫి, బిల్ కలెక్టర్ రాజు, స్థానిక వార్డు సభ్యులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నషాముక్త్ భారత్ అభియాన్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయ లక్ష్మి   ్మ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలు, మద్యపానం మరియు ఇతర వ్యసనాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా సమాజాన్ని వ్యసన రహితంగా తీర్చిదిద్దేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వసంతకుమారి, డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి, జిల్లా సమాచార అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్, జిల్లా బీసీ అధికారి ఇందిరా, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి సుకీర్తితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# నేడు రైతు వేదికలలో విత్తన మేళ

**రైతులకు అందుబాటులో సన్న రక విత్తనాలు**

**జిల్లా వ్యవసాయ అధికారి జె. బాపూరావు**

మల్హార్ రావు, జూన్ 22, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా 11 మండలాలలోని 23 రైతు వేదికలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి జే. బాబురావు తెలిపారు. విత్తన మేళ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బోనస్ సన్న రకాల వరి విత్తనాలు మరియు చిరుధాన్యాలు, పప్పు ధాన్యాల విత్తనాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ నెల 30 వరకు నిర్వహించే విత్తన మేళ కార్యక్రమాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## కారు ఢీకొని ఒకరి దుర్మరణం

చెన్నారావుపేట, జూన్ 22, ప్రభాతవార్త



ఊరు వెళ్లిన భార్యను రాత్రి కావడంతో ఇంటికి తీసుకొచ్చేందుకు వెళుతున్న భర్త రోడ్డు ప్రమాదంలో మృత్యుఒడిలోకి చేరిన విషాదకర సంఘటన మండలంలో ఆదివారం రాత్రి నెలకొంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఖాదర్‌పేట గ్రామానికి చెందిన కడదూరి ఇంద్రసేనారెడ్డి(48) అనే వ్యక్తి వ్యవసాయంతో పాటు వరికోత యంత్రాన్ని నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటాడన్నారు. కాగా ఇతని భార్య స్వరూప బంధువుల ఇంటికి వెళ్లి తిరుగు ప్రయాణం అయిందన్నారు. అప్పటికే రాత్రి కావడంతో తీసుకొచ్చేందుకు భర్త ఇంటి నుండి నర్సంపేటకు ద్విచక్ర వాహనంతో వెళ్లాడన్నారు. ఈ క్రమంలో నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి పాతముగ్ధుంపురం లోలెవల్ కాజ్వే సమీపంలో నర్సంపేట నుండి చెన్నారావుపేటకు వస్తున్న వాహనం ఢీకొట్టిందన్నారు. ఈ ప్రమాదంలో ఇంద్రసేనారెడ్డి బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

**-ఖాదర్‌పేటలో విషాదచాయలు...**

రోడ్డు ప్రమాదంలో ఇంద్రసేనారెడ్డి అకాల మృతిచెందడంతో విషాదఛాయలు అలముకున్నాయి. అందరితో అన్యూన్యంగా ఉండే ఇంద్రసేనారెడ్డి ఇలా ప్రమాదంలో మృతిచెందడంతో నమ్మలేకపోయారు. అప్పటికే అక్కడికి చేరుకున్న భార్య స్వరూప భర్త శవంపై రోదించడం కంటతడిపెట్టించింది. ఎదురుగా వస్తున్న వాహనం వేగంగా ఢీకొనడం మూలంగానే ప్రమాదం జరిగిందని వారు ఆరోపించారు. కాగా మృతుడి కుమారుడు నవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన వాహన డ్రైవర్ గణేష్‌పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శికి సన్మానం



చెన్నారావుపేట, జూన్ 22, ప్రభాతవార్త

చెన్నారావుపేట పంచాయతీ కార్యదర్శి సట్ల సుప్రజను స్థానిక గ్రామపంచాయతి పాలకవర్గం సోమవారం సన్మానించారు. ఇటీవలే బదిలీల్లో భాగంగా కార్యదర్శి చెన్నారావుపేట గ్రామానికి చేరుకొని విధుల్లో చేరి బాధ్యతలు చేపట్టారు. ఈమేరకు గ్రామ సర్పంచ్ కందిశ్వేత ఆధ్వర్యంలో కార్యదర్శికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కార్యదర్శులదే కీలక పాత్ర అన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేపిస్తూ ఆదర్శంగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్, వార్డు సభ్యులు లక్క రాజు, మాచర్ల ఎల్లగౌడ్, రమేష్, రాధిక, భారతి, ఐలయ్య తదితరులు ఉన్నారు.

## బొడ్రాయి, దుర్గామాతకు అభిషేకం

నర్మెట, జూన్ 22 ప్రభాతవార్త :

నర్మెట మండలంలోని వెల్దండలో బొడ్రాయి, దుర్గమాత అమ్మవారికి సోమవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కంతి ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామంలో పాడిపంట సమృద్ధిగా పండి, వ్యాపారాలు సుభిక్షంగా జరుగాలని 41వరోజుల క్రితం బొడ్రాయి, దుర్గమాత విగ్రహాల ప్రతిష్టాపనను అంగరంగవైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా విగ్రహా ప్రతిష్టాపనలు చేసి 41రోజులు పూర్తి చేసుకున్నందున గణపతిపూజ, ప్రత్యేకహోమం, అమ్మవారికి అభిషేకం నిర్వహించినట్లు వేదపండితులు ప్రణయ్ తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుస్సిలతా కర్ణాకర్రెడ్డి, కమిటీ చైర్మన్ వంగ భూపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు పిట్టలకృష్ణమూర్తి, చెవుల ఓజాలు, బొల్లం అవినాష్, కల్యాణం ఉప్పలమ్మ, కల్యాణం విజయ, కమిటీ ప్రతినిధులు జాజాల వెంకటరత్నం, కొంపెల్లి భాస్కర్, కొండ శ్రీనివాస్, పిట్టల నరేష్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కొన్నె సంపత్, మంద వాసురెడ్డి, పులిగిల్ల పెద్దాపురం, మంద శ్రీకాంత్ రెడ్డి, కాసర్ల రాజు, గూటం రాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్దే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

నల్లబెల్లి, జూన్ 22, ప్రభాతవార్త

పల్లె సీమలే దేశానికి పట్టుకొమ్మలని అలాంటి గ్రామాల సమగ్ర అభివృద్దే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మాలోతు చరణ్ సింగ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నారక్కపేట గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో 15లక్షల రూపాయల సీసీ రోడ్డు మంజూరు కాగా స్థానిక సర్పంచ్ దండెం సంపత్ అధ్యక్షతన ఆ అభివృద్ధి పనులను చరణ్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో అనతి కాలంలోనే అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజా ప్రభుత్వంగా పేరు తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే రోజుల్లో మరిన్ని



అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాలలోని అంతర్గత పక్కా రహదారులు కనీస సౌకర్యాలను ఏర్పాటు చేసే దశగా వడివడిగా ముందుకు సాగుతున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు అనడానికి ఈ అభివృద్ధి పనులే నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, కడుతూరి కటయ్య, గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి, వార్డు సభ్యులు ధారా అనిత, భూంపల్లి శ్రీనివాస్, మెరుగు శివ, అడపా చంద్రకళ రాజు, మాజీ ఉపసర్పంచ్ వడ్లూరి రమేష్, కేత్తే రాజేందర్, బీసీ సెల్ మండల వైస్ ప్రెసిడెంట్ కుంచాల రాజు, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు హుస్సేన్, అడిచర్ల శ్రీనివాస్, మామిడి కృష్ణ, దండం రాకేష్, అడపా రాజు, దండం రవీందర్, పాక కుమార్, చిందం కుమార్, ఉప్పుల మహేష్, రాజకుమార్, సుమన్ గౌడ్, క్రాంతి, నరేష్, శ్రీకాంత్, పట్టాభి, అనిల్, రాజు, రాములుతోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం లో మహిళ తలకు తీవ్ర గాయాలు

.ప్రభాతవార్త ఏటూర్ నాగారం జూన్ 22.:

మండల కేంద్రంలోని ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపంలో మహిళను ఆటో ఢీ కొట్టిన సంఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కన్నాయిగూడెం మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన సిద్దబోయిన కృష్ణవేణి, భర్త అశోక్, వ:28సం: లు మానసిక స్థితి సరిగా లేనందున ఈరోజు ఉదయం కన్నాయిగూడెం నుండి గుర్తు తెలియని వాహనంలో ఎటురునాగారంకు వచ్చినద ని, ఏటూరునాగారం నుండి కాలినడకన ఆ మహిళ చిన్నబోయినపల్లి వైపు వెళుచుండగా ఫారెస్ట్ చెక్ పోస్ట్ దాటి న తర్వాత ఏడుల్ల బయ్యారంకు చెందిన నిట్ట శంకర్, తండ్రి సమ్మయ్య వయసు 40 సంవత్సరాలు అను అతడు తన యొక్క



సొంత ఆటో టీజీ 28 టి 2769 గల ఆటోలో తన బంధువులను తీసుకొని ములుగు హాస్పిటల్ కి వెళ్ళుచూ ఉదయం ప్రమాదవశాత్తు ఆ మహిళను ఢీకొట్టగా ఆమె తలకు తీవ్ర గాయాలయి అక్కడే పడిపోయినద ని, ఆటో డ్రైవర్ భయంతో ఆటోను ఆపకుండా వెళ్లిపోయాడ ని, వెంటనే సమాచారం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని ఆ మహిళను ఏటూరు నాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు .ఆ మహిళ యొక్క పూర్తి వివరాలు తెలుసుకొని ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించడం జరిగిందన్నారు .ఒంటిగంట తర్వాత ఆ మహిళ యొక్క తల్లిదండ్రులు ఏటూరు నాగారం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొనగా డాక్టర్ గారి సలహా మేరకు మెరుగైన వైద్యం కొరకు ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని . ప్రస్తుతం ఆ మహిళ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంద ని తెలిపారు .ప్రమాదానికి కారణమైన ఆటోను, ఆటో డ్రైవర్ను గుర్తించడం జరిగింద ని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు .

## వీఎస్ఆర్ నగర్‌లో మొహరం వేడుకలు

బచ్చన్నపేట, జూన్ 22 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంలోని విఎస్ఆర్ నగర్ గ్రామంలో మొహరం పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. కులమతాలకు అతీతంగా గ్రామ ప్రజలు వేడుకల్లో పాల్గొని సామరస్యాన్ని చాటారు. పీరీలను రంగురంగుల అలంకరణలతో అందంగా తీర్చిదిద్ది గ్రామ పురవీధులలో ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, వేడుకలు కనుల పండుగగా సాగాయి. ఈ కార్యక్రమంలో మొహరం కమిటీ సభ్యులు మహమ్మద్ అన్వర్, కోనేటిస్వామి, రెడ్డబోయిన సత్యనారాయణ, ముసిని శ్రీనివాస్, రెడ్డబోయిన అశోక్, ఆలేటి సిద్ధిరాములు, జంగాసిద్ధులు, రెడ్డబోయిన సహదేవ్, శ్రీరాములహరి, మదర్, గ్రామపెద్దలు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యతీసుకోవాలి

రఘునాథపల్లి, జూన్ 22 ప్రభాతవార్త :

పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యతీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల కో ఆర్డినేటర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ ఎండి.యునస్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు తమ ఇష్టానుసారంగా ప్రభుత్వ నిబంధనలు తుంగలోతొక్కి పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నారన్నారు. మార్కెట్ రేట్‌కంటే ఎక్కువపెట్టి అమ్ముతున్నారని, విద్యార్థుల తల్లితండ్రులు పిల్లల చదువుకోసం తమ రెక్కలు ముక్కలు చేసుకొని కష్ట పడుతుంటే వారి శ్రమను ప్రైవేట్ పాఠశాలలు ఫీజులు, యూనిఫామ్, పాఠ్యపుస్తకాల రూపంలో దోచుకుంటున్నాయని మండిపడ్డారు. ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు విక్రయిస్తే సహించేది లేదన్నారు. దీనిపై విద్యాఅధికారులు తనిఖీలుచేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు పస్తం పృథ్వీరాజ్, సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి, సహాయ కార్యదర్శి కందుకూరు మల్లేశం, ఏఐవైఎఫ్ నాయకుడు, వేల్పుల ప్రవీణ్, పసుల దానియేలు, తూడి వేణు, రోహిత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోక్సోచట్టాలు - మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన

జనగామ, జూన్ 22 ప్రభాతవార్త :



చౌడారంలోని ఆదర్శ పాఠశాలలో జిల్లా లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ మంచాల రవీందర్ విద్యార్థులకు పోక్సోచట్టాలపై, మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన సోమవారం నిర్వహించారు. బాలబాలికలు తమహక్కులు, చట్టపరమైన రక్షణ గురించి తెలుసుకోవాలని సూచించారు. పోక్సో చట్టం బాలల రక్షణకోసం రూపొందించబడిన ముఖ్యమైన చట్టమని వివరించారు. మత్తుపదార్థాల వినియోగంవల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్య సమస్యలు, కుటుంబం సమాజంపై పడే ప్రతికూల ప్రభావాల గురించి విద్యార్థులకు వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీతారామరాజు, శేఖర్, జితేందర్, సునీత, స్వాతిపాల్గొని విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు.

## ఎంసెట్ - 2026 సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభం

జనగామ టౌన్, జూన్ 22 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి రోజు సోమవారం ఎంసెట్-2026 సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలీసెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో భాగంగా సుమారుగా 280పైగా మంది విద్యార్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. శ్రీనివాస్ తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియలో చీఫ్ వెరిఫికేషన్ ఆఫీసర్ డాక్టర్.బి.ఎన్.సురేఖ, వెరిఫికేషన్ ఆఫీసర్ డాక్టర్ ఎ.రవీందర్ నాయక్, సిస్టం అడ్మినిస్ట్రేషన్ టి.కరుణాకర్, జి.కల్పన, ఆర్.కుమారస్వామి, డి.సరోజ, వై.కళావతి, సుజాత పాల్గొన్నారు.

# ఏజెన్సీ విద్యపై సమీక్ష చేపట్టాలి

## ఐటీడీఏ పీవో కి వినతి పత్రం అందజేసిన ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, జూన్ 22:** దేశానికి స్వాతంత్రం వచ్చి శతాబ్దానికి చేరువవుతున్నా తెలంగాణ ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన విద్యార్థులకు ఇప్పటికీ నాణ్యమైన విద్య అందడం లేదని, ఇది ఆదివాసీలపై కొనసాగు తున్న చారిత్రక అన్యాయమని ఆదివాసీ నవ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నర్సింహ మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పోను కలిసి ఏజెన్సీ విద్యలోని సమస్యలపై సమగ్ర మెమోరాండం సమర్పించారు.

### అడవికి ఇంకా చేరని అక్షరం...

ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి కారణంగా ఏజెన్సీ విద్య తీవ్ర సంక్షోభంలో కూరుకు పోయిందని నర్సింహమూర్తి పేర్కొన్నారు. విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాలు కూడా అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

### ఏఎస్ఈఆర్ నివేదికతో బయటపడిన దుస్థితి.

ఏఎస్ఈఆర్2024 నివేదిక ప్రకారం 5వ తరగతి విద్యార్థుల్లో 61 శాతం మందికి 2వ తరగతి తెలుగు పాఠం చదవడం రాకపోగా, 71 శాతం మందికి సాధారణ తీసివేతలు చేయడం కూడా రాదని తెలిపారు. పై తరగతులకు వెళ్లే కొద్దీ గిరిజన విద్యార్థుల డ్రాపౌట్ రేటు పెరుగుతోందన్నారు.

### బాల కార్మికుల తయారీ కేంద్రాలుగా



### ఏకోపాధ్యాయ బడులు.

ఐటీడీఏ పరిధిలోని 194 గిరిజన ఆశ్రమ, ప్రాథమిక పాఠశాలల్లో 89 పాఠశాలలు ఏకోపాధ్యాయ బడులేనని పేర్కొన్నారు. ఒక్క ఉపాధ్యాయుడు సమావేశాలకు వెళ్లినా ఆ రోజు బడి మూతపడుతోందని, నెలలో 6 నుంచి 8 రోజుల పాటు తరగతులు జరగని పరిస్థితి నెల కొన్నదని విమర్శించారు. ఇటువంటి పాఠశాలలు బాల కార్మికులను తయారు చేసే కేంద్రాలుగా మారాయని ఆరోపించారు.

### 14 ఏళ్లుగా ఉపాధ్యాయ నియామకాలు శూన్యం.

2012 తర్వాత ఐటీడీఏ పాఠశాలల్లో ఉపాధ్యాయ నియామకాలు జరగలేదని, ప్రస్తుతం 417 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరతతో 8, 9, 10 తరగతుల్లో సైన్స్, గణితం, ఇంగ్లీష్ బోధన తీవ్రంగా దెబ్బ తింటోందని పేర్కొన్నారు. ఖాళీలను కాంట్రాక్ట్ లేదా సీఆర్టీ విధానంలో తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

### లక్షలు ఖర్చు పెట్టిన.. ఫలితం అక్షరాస్యతే...

ఐటీడీఏ పాఠశాలల్లో ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం ఏటా రూ.1.20 లక్షలు ఖర్చు చేస్తున్నప్పటికీ, విద్యార్థులను విద్యా వంతులుగా కాకుండా కేవలం అక్షరాస్యులుగానే తయారు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇంత భారీ వ్యయం చేసినా విద్యా ప్రమాణాలు పెరగకపోవడం ఆందోళన కరమన్నారు. 80 శాతం మంది విద్యార్థులు రక్తహీనత తో ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరైన పోషకాహారం లేక అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొంటూ వారానికి మూడు సార్లు గుడ్డు, రెండు సార్లు చికెన్, రోజూ రాగిజావ, ఆకుకూరలతో ప్రత్యేక మెనూ అమలు చేయాలని కోరారు.

### పర్యవేక్షణలో అధికారుల వైఫల్యం.

ఏటీడీవో, టీటీడీవో, డీడీ స్థాయి అధికారులు ఉన్నప్పటికీ పాఠశాలల పర్యవేక్షణ సరిగా జరగడం లేదని ఆరోపించారు. కొందరు ఉపాధ్యాయులు భారీ జీతాలు తీసుకుంటూ విధులకు గైర్హాజరవుతున్నారని, తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివిస్తూ గిరిజన విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాట మాడుతున్నారని ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకెళ్లారు.

### 30 రోజుల్లో చర్యలు లేకపోతే దీక్ష .

ఏకోపాధ్యాయ పాఠశాలలను రద్దు చేసి అదనపు ఉపాధ్యాయులను నియమించాలని, 417 ఖాళీలను మూడు నెలల్లో స్థానిక ఎస్టీ అభ్యర్థులతో భర్తీ చేయాలని, బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్య విషయంలో నిర్లక్ష్యం కొనసాగితే ఆదివి బిడ్డలకు మరింత అన్యాయం జరుగుతుందని హెచ్చరిస్తూ, 30 రోజుల్లో చర్యలు చేపట్టకపోతే ఐటీడీఏ కార్యాలయం ఎదుట శాంతియుత నిరాహార దీక్ష చేపడతామని ఆదివాసీ నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహమూర్తి హెచ్చరించారు.

# ములుగు వార్త

## ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం

### జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, జూన్ 22:




ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకుని ప్రజా సమస్యలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 78 అర్జీలు అందగా, వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 35, పెన్షన్లకు 18, ఇతర శాఖలకు సంబంధించినవి 25 ఉన్నాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణి అర్జీలపై నిరంతర సమీక్ష నిర్వహించి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జీ, సంపత్‌రావు, ఆర్డీఓ కృష్ణవేణి, డీఆర్డీఓ రవికుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జీవనోపాధి పథకాల అమలుకు వేగం

### ఆదివాసీ, పీవీటీజీ కుటుంబాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి : సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,జూన్ 22:** స్వయం ఉపాధి, జీవనోపాధి కార్యక్రమాల అమలును వేగవంతం చేసి లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ జిల్లా కలెక్టర్లకు సూచించారు.సోమవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ సమగ్ర జీవనోపాధి, సామాజిక అభ్యున్నతి కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ములుగు జిల్లా నుంచి కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు పాల్గొన్నారు. లబ్ధిదారులకు ఉత్పాదక ఆస్తుల పంపిణీ, జీవనోపాధి అవకాశాల కల్పన వేగవంతం చేయాలని, ఆధార్, జాబ్ కార్డులు, రేషన్ కార్డులు, గృహాలు, ఆరోగ్య సేవలు వంటి సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు.వ్యవసాయం, పశుసంవర్ధక, ఉద్యానవన శాఖలతో సమన్వయం పెంచి బహుళ జీవనోపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. అలాగే ఇప్పపువ్వు, తేనె సేకరణ, తేనెటీగల పెంపకం, వెదురు సాగు వంటి అటవీ ఆధారిత ఉపాధి కార్యక్రమాలను ప్రోత్సహించి ఆదివాసీ కుటుంబాల ఆదాయాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.ఆదివాసీ, పీవీటీజీ కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేసి ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంపత్‌రావు, డీఆర్‌డీఏ పీడీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భరోసా కేంద్రంతో బాధితులకు భరోసా

### సత్వర న్యాయం, పునరావాసమే లక్ష్యం: ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, జూన్ 22:** మహిళలు, చిన్నారుల రక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ బాధితులకు సత్వర న్యాయం, భద్రత, పునరావాసం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ సూచించారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి కన్వర్జెన్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. లైంగిక వేధింపులు, పోక్సో, గృహహింస కేసుల బాధితులకు వైద్యం, కౌన్సెలింగ్, న్యాయ సహాయం, పరిహారం, ఆశ్రయం వంటి సేవలు సకాలంలో అందించాలని అధికారులను ఆదేశించారు.భరోసా కేంద్రం ద్వారా ఈ ఏడాది బాధితులకు కౌన్సెలింగ్, వైద్య సహకారం, న్యాయ సహాయం, విద్యా సదుపాయాలు కల్పించడంతో పాటు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. పలు పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా కేంద్రం కీలక పాత్ర పోషించిందన్నారు.సమావేశంలో ఏటూరు నాగారం ఏఎస్పీ మనన్ భట్, డీఎస్పీ కిషోర్ కుమార్, డీడబ్ల్యూఓ ప్రేమలత, ఎస్ఐ రాజ్యలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఆరోగ్యమే సేవలకి బలం

### జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు.

### 200 మంది అధికారులు, ఉద్యోగులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, జూన్ 22:** ఉద్యోగుల ఆరోగ్యమే సేవల సామర్థ్యానికి పునాదిగా ఉంటుందని జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహ దేవరావు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత హెల్త్ ప్రొఫైల్ పరీక్షల శిబిరాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు విధి నిర్వహణలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగ్గా ఉంటే ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించగలరని తెలిపారు.ములుగు ప్రభుత్వ ఆసుపత్రి



సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో సుమారు 200 మంది అధికారులు, ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంపత్‌రావు, సి.హెచ్. మహేందర్ జీతో పాటు సంఘ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# మంగపేట మండలంలో ఇసుక దోపిడి జరుగుతుంది

## పట్టా భూములు, సీతమ్మ సాగర్ ప్రాజెక్టు డిసిల్టేషన్ పేరుతో గోదావరిలో ఇసుక దందా.

## కుడుముల లక్ష్మీనారాయణ.



**మంగపేట మే22, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని గంపోనిగూడెం గ్రామ సమీపంలో, పొదుమూరు రెవెన్యూ పరిధిలోని పట్టా భూముల్లో ఇసుక మేటలు ఏర్పడ్డాయని చూపిస్తూ, రెవెన్యూ, వ్యవసాయ, మైనింగ్, భూగర్భ జలాలు, ఇరిగేషన్ తదితర శాఖల నుంచి అనుమతులు పొంది, రాజకీయ అండదండలతో కొందరు ఇసుక కాంట్రాక్టర్లు గోదావరి నదిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్నారని బీ ఆర్ ఎస్ నాయకులు కుడుముల లక్ష్మీనారాయణ ఆరోపించారు. ప్రధాన ఆరోపణలు మండల కేంద్రం సమీపం లోని దొంగలవార్రె ప్రాంతంలో నడి గోదావరిలో భారీ యంత్రాలతో ఇసుకను అక్రమంగా తవ్వి, లారీల ద్వారా తరలిస్తూ కోట్ల రూపాయల ప్రజా సంపదను దోచుకుంటున్నారు. ఈ వ్యవహారం పూర్తిగా అక్రమమని తెలిసినా, ఇసుక కాంట్రాక్టర్ల నుంచి ముడుపులు తీసుకొని అధికార పార్టీ నాయకులు ప్రేక్షకుల పాత్ర పోషిస్తున్నారని మండిపడ్డారు. గోదావరి ఒడ్డు నుంచి కిలోమీటర్ల మేర నదిలో రహదారి నిర్మాణం జరుగుతున్నా ఇరిగేషన్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఎకో సెన్సిటివ్ జోన్ నిబంధనలపై ప్రశ్నలు గతంలో ఇదే ప్రాంతంలో గంపోనిగూడెం గిరిజన సహకార సంఘం ఇసుక క్వారీ అనుమతి కోరగా, ఈ ప్రాంతం ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలోకి వస్తుందని పేర్కొంటూ అనుమతి నిరాకరించారు. అదే ప్రాంతంలో ఉన్న పట్టా భూములకు మాత్రం ఇసుక తవ్వకాల అనుమతులు ఎలా ఇచ్చారో అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘానికి వర్తించిన ఎకో సెన్సిటివ్ జోన్ నిబంధనలు పట్టా భూములకు వర్తించవా? అధికార పార్టీ ఒత్తిడితో నిబంధనలను పక్కన పెట్టి అనుమతులు ఇచ్చారా అని ప్రశ్నించారు. కరకట్ట, రహదారి నిర్మాణంపై పొదుమూరు ప్రాంతం నుంచి కరకట్ట నిర్మాణం ఇప్పటికే చేపట్టబడిందని, పాత కరకట్ట నిర్మాణ అవశేషాలను తొలగించి రహదారి ఏర్పాటు చేసి ఇసుక తరలిస్తున్నప్పటికీ అధికారులు స్పందించక పోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. గిరిజనుల పట్ల వివ క్షగిరిజనులకు లబ్ధి చేకూరుస్తామని చెప్పుకునే ప్రభుత్వం, గిరిజన సంఘానికి అనుమతి ఇవ్వకుండా, ఎకో సెన్సిటివ్ జోన్‌లో ఉన్న పట్టా భూములకు అనుమతులు ఇవ్వడం వెనుక కారణాలు వెల్లడించాలని కోరారు. డిసిల్టేషన్ పేరుతో అక్రమాలు సీతమ్మ సాగర్ ప్రాజెక్టు డిసిల్టేషన్ పేరుతో మంగపేట మండలంలో ఇసుక తవ్వకాలు జరుగుతు న్నాయని, ఇది పూర్తిగా అనుమానాస్పద వ్యవ హారమని పేర్కొన్నారు. ఆర్ టీ ఐ ద్వారా ప్రభుత్వమే ఇచ్చిన సమాచార ప్రకారం మంగపేట మండలంలోని ఏ గ్రామమూ సీతమ్మ సాగర్ ప్రాజెక్టు ముంపు పరిధిలోకి రావడం లేదన్నారు. ముంపు ప్రభావం లేని ప్రాంతంలో డిసిల్టేషన్ పేరుతో ఇసుక తవ్వకాలకు అనుమతులు ఎవరి ఒత్తిడితో ఇచ్చారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ జీ టీ ఉత్తర్వుల ప్రస్తావన జాతీయ హరిత ట్రిబ్యునల్ ఉత్తర్వుల మేరకు మార్చి 2023న సీతమ్మ సాగర్ ప్రాజెక్టు పనులు నిలిపి వేయబడ్డాయని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితిలో ప్రాజెక్టు పేరుతో ముంపు లేని ప్రాంతంలో డిసిల్టేషన్ చేపట్టడం చట్టబద్ధమేన అని ప్రశ్నించారు. ముంపు మండలాల వివరాలు సీతమ్మ సాగర్ ప్రాజెక్టు ముంపు ప్రభావం ప్రధానంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం, మణుగూరు, చర్ల, దుమ్ముగూడెం మండలాలకే పరిమితమైందన్నారు. ములుగు జిల్లా మంగపేట మండలాన్ని ముంపు ప్రాంతంగా ఎప్పుడు ప్రకటించారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి సవాల్ డిసిల్టేషన్ పేరుతో జరుగుతున్న ఈ ఇసుక తవ్వకాల ద్వారా ఎన్ని కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నారో ప్రజలకు తెలుసునన్నారు. అక్రమ ఇసుక క్వారీల వెనుక ఎవరి హస్తం ఉందో అధికార పార్టీ నాయకులు బహిర్గతం చేయాలని, లేకపోతే వెంటనే క్వారీలను మూసివేసి తమ చిత్తశుద్ధిని నిరూపించు కోవాలని అన్నారు. అధికార పార్టీ నాయకులు ఈ అంశంపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. అధికారం అండగా అక్రమ అనుమతులతో గోదావరి సహజ సంపదను దోచుకునే ప్రయత్నాలకు ప్రభుత్వ పెద్దల ప్రోత్సాహం ఉందా అనే అనుమానం ప్రజల్లో వ్యక్తమవుతోందని కుడుముల లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, మల్లూర్ దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, ములుగు జిల్లా నాయకులు పప్పు వెంకట్ రెడ్డి, నర్సింహసాగర్ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు, ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, పార్టీ నాయకులు, చల్ల గురుగుల తిరుపతి, టైలర్ వెంకట్ రెడ్డి, యూత్ నాయకులు పిల్లలమర్రి వేణు, గౌని రమేష్, లక్ష్మణ్, గడ్డి సునీల్, సోషల్ మీడియా వారియర్స్, బీసా సాంబయ్య, గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు,

# ఏటూరునాగారం వార్త

## పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు.

### బాధితురాలికి రూ.10 లక్షల పరిహారం.

### పోక్సో కోర్టు తీర్పు.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, జూన్ 22:** బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి ములుగు ప్రత్యేక పోక్సో కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. అలాగే బాధితురాలికి రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది.కన్నాయిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో 2023లో నమోదైన పోక్సో కేసును విచారించిన ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎస్‌వీపీ సూర్యచంద్రకళ ఈ మేరకు తీర్పు వెలువరించారు. కన్నాయిగూడెం గ్రామానికి చెందిన కొరగట్ల సత్యనారాయణ (45)ను దోషిగా నిర్ధారిస్తూ 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.6 వేల జరిమానా విధించారు.ఈ కేసులో అప్పటి ఎస్ఐ ఎం. సురేష్ ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, సీఐలు కె. శివప్రసాద్, ఎం. రాజు దర్యాప్తు నిర్వహించారు. కోర్టు మానిటరింగ్ అధికారి డీఎస్పీ కిషోర్, కోర్టు లైజనింగ్ అధికారి ఎస్ఐ నాగరాజు, సీడీఓ సిబ్బంది, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేసు విజయవంతంగా నిరూపించడంలో కీలక పాత్ర పోషించారు.దోషికి శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారులు, కోర్టు సిబ్బంది, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ అభినందించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల పట్ల జిల్లా పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

## మొబైల్ డీటీఆర్ ట్రాలీ సేవలు ప్రారంభం

### డి టి ఆర్ ట్రాలీని ప్రారంభించిన ఎస్ఈ బి.బిక్షపతి



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, జూన్ 22:** విద్యుత్ వినియోగ దారులకు నిరంతరాయ సేవలు అందించేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ ములుగు సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ డీటీఆర్ ట్రాలీని సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్) బి. భిక్షపతి సోమవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్ అయినా, ఓవర్‌లోడ్ కారణంగా పనిచేయని పరిస్థితుల్లో తాత్కాలికంగా ఈ మొబైల్ డీటీఆర్ ట్రాలీలోని ట్రాన్స్‌ఫార్మర్‌ను వినియోగించి వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించవచ్చని తెలిపారు.మారుమూల, అటవీ, గిరిజన ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాల సమయంలో త్వరితగతిన సేవలు అందించేందుకు ఈ ట్రాలీ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. దీనివల్ల విద్యుత్ పునరుద్ధరణ సమయం తగ్గి వినియోగ దారుల ఇబ్బందులు నివారించబడతాయని చెప్పారు.కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ కన్నా రాజు, ఏడీఈ వేణుగోపాల్, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు.

### హాస్టళ్లు, గురుకులాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, జూన్ 22:** ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలు, అంగన్వాడీ కేంద్రాల్లో పరి శుభ్రతను కచ్చితం గా పాటిస్తూ ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహ దేవరావు అధి కారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వ హించిన జిల్లా స్థాయి ఫుడ్ సేఫ్టీ అడ్వైజరీ కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడారు. హాస్టళ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఆహార తయారీ ప్రాంతా లను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు సిబ్బందికి ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.ఆర్వో ప్లాంట్ల నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించాలని, వీధి ఆహార విక్రయ కేంద్రాలను ప్రతి వారం తనిఖీ చేసి ప్రజలకు సురక్షితమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమావేశంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జీ, ఎం. సంపత్‌రావు, ఫుడ్ సేఫ్టీ అధికారి పాల్గొన్నారు.

## మండల యువజన కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా భైరి అభిలాష్ నియామకం



**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావుపేట మండల యువజన కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా భైరి అభిలాష్ నియమితులయ్యారు. సోమ వారం పసర గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఈ నియామకం జరిగింది. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ముఖ్య అతిథిగా హాజరై అభిలాష్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, “పార్టీ కోసం కష్టపడే వారికి పదవులు వస్తాయి. దానికి నిదర్శనం అభిలాష్. కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. యువజన నాయకులందరినీ ఏకతాటిపైకి తెచ్చి పార్టీని బలోపేతం చేయాలి“ అని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి. ఇస్సార్ ఖాన్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణితో పాటు రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువజన, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏజెన్సీలను రెన్యువల్ చేసి పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**నల్లగొండ, జూన్ 22 ప్రభాతవార్త :** నల్లగొండ జిల్లా ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ఔట్సోర్సింగ్ సిబ్బంది సోమవారం కలెక్టరేట్ కారా ్యలయంలో కలెక్టర్ చంద్రశేఖర్ ను కలిశారు. తమ యొక్క ఏజెన్సీలను రెన్యువల్ చేసి, వేతనాలను ప్రతి నెల మొదటి తారీకున జీతాలు చెల్లించాలని, అదేవిధంగా గత సంవత్సరం ఆరు నెలల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.కలెక్టర్ సానుకూలంగా స్పందించి రెండు మూడు రోజుల్లో ఏజెన్సీలను రెన్యువల్ చేస్తామని,పెండింగ్ జీతాలను వారంలోపు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సంకటి రమేష్, అనురాధ, రామ్ నరేష్, విజయ్ సోనీ,రాము,మానస ,మాధవి,సత్యనారాయణ, సురేష్ వెంకటయ్యా, మల్లేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# ఫస్టాఫ్ పాలన అట్టర్ ఫ్లాప్

**మార్పు కోరుకున్నోళ్లు నేడు నెత్తికొట్టుకుంటున్నరుఅబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి దేశానికే రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన ఘనత కెసిఆర్ దే మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగంఖిసర్ పై శ్రేణులు పూర్తిస్థాయిలో దృష్టిపెట్టాలని సూచ ప్రతి కార్యకర్తకూ డిజిటల్ కార్డు ఇస్తామని వెల్లడి పరకాల నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్**

పరకాల (ప్రభాతవార్త )



రేవంత్‌రెడ్డి పాలన ఫస్టాఫ్ అట్టర్ ఫ్లాప్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. సోమవారం దామెర మండల కేంద్రంలోని ఏఎన్ఆర్ గార్డెన్ లో పరకాల నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి , ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి , పార్టీకి చెందిన ముఖ్యనేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎస్ఐఆర్, పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి.. హిట్లర్ నాకు ఆదర్శం అనడంచాలా సిగ్గు చేటని మాట్లాడారు. రేవంత్ ఫస్టాఫ్ పాలన అట్టర్ ఫ్లాప్ అని కేటీఆర్ పేర్కొన్నారు. హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకున్న రేవంత్ వల్ల ప్రజలకు న్యాయం జరగదన్నారు. కేసీఆర్ పథకాలను కనుమరుగు చేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నా అది సాధ్యం కాదన్నారు. రెండున్నర ఏళ్లలో కాంగ్రెస్ చేసింది శూన్యమన్నారు. .రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా నిజాయితీగా ఎన్నికలు జరిగితే కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ 100 సీట్లు గెలిచి తీరుతుందని కేటీఆర్ స్పష్టంచేశారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన అప్పులతో రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉండే సాగునీటి ప్రాజెక్టులను చేపట్టారని గుర్తుచేశారు. 24 గంటలు కరెంటు ఇచ్చిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అని స్పష్టంచేశారు. రాష్ట్రంలోని విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామన్న హామీ మాత్రం నెరవేరలేదన్నారు. రేవంత్‌రెడ్డికి అవగాహనారాహిత్యం అంతకంతకూ పెరుగుతున్నదని, హి ట్లర్‌ను ఆదర్శంగా తీసుకున్న ఏకైక నాయకుడు రేవంతే అని, ఆయన అడుగుజాడల్లో నడువడమంటే విధ్వంసాన్ని కోరుకోవడమే అవుతుందని ఎద్దేవా చేశారు. విషాదాన్ని వినోదంగా చూడటం ఆయనకే సాధ్యమైందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని కేటీఆర్ తేల్చిచెప్పారు. క్షేత్రస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రమిస్తే బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంద ని స్పష్టం చేశారు. బూత్‌ల వారీగా ఓటింగ్ ప్రక్రియపై బీఆర్ఎస్ శ్రేణులు దృష్టి సారించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఓటింగ్ సమీక్ష ప్రక్రియ పై కార్యకర్తలు పూర్తిస్థాయి దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. బోగస్ ఓట్లను అరికట్టడంపై దృష్టి సారించాలని, అదే సమయంలో అర్హుల ఓట్ల తొలగింపు జరిగే అవకాశం ఉంటే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశ్చిమబెంగాల్‌లో 95 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని వివరించారు. పరకాల నియోజకవర్గంలో ప్రతి పోలింగ్ కేంద్రాల్లో ఈసారి బీఆర్ఎస్‌కు మెజారిటీ రావాలని, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పరాజయం నియోజకవర్గ కార్యకర్తల చేతుల్లోనే ఉన్నదని అన్నారు. పార్టీలోని ప్రతి నాయకుడు, కార్యకర్త తమ సొంత పోలింగ్ కేంద్రంలో మెజారిటీ చూపెట్టాలని, అప్పుడే పార్టీ పటిష్టమవుతుందని అన్నారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, పార్టీ కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తకు డిజిటల్ గుర్తింపు కార్డు ఇస్తామని, దీంతో అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ కార్యాలయాల్లో గౌరవం లభించే పరిస్థితి ఉంటుందని వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఏజెంటే కథానాయకుడిగా వ్య వహరించాలని సూచించారు. రాష్ట్రంలో దండుపాళ్యం బ్యాచ్‌ను తరిమికొట్టే బాధ్యత పార్టీ కార్యకర్తలదేనని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, వినయ్ భాస్కర్, నాయకులు వాసుదేవ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్లు , పిఎసిఎస్ చైర్మన్లు , డైరెక్టర్లు, ఆయా మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలునాయకురాళ్లు పాల్గొన్నారు

## డ్రగ్స్ పై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు

**హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్**

**జూన్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:సోమవారం హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్ మర్కాజి స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు యాంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. పిల్లలకి డ్రగ్స్కి అలవాటైతే ఏ విధమైన పర్యవసానాలు, జీవితం ఎలా నాశనం అవుతుందో వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మరియు టిజీఎన్ఏబి ఇన్స్పెక్టర్ రవీందర్. హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ ఎస్సై సతీష్ మరియు బ్లూ కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా వాగ్దేవి కాలేజీలో సిఐ మచ్చ శివకుమార్ నేతృత్వంలో స్టూడెంట్స్ తో సే నో టు డ్రగ్స్ సిగ్నేచర్ క్యాంపెయిన్ ప్రోగ్రాం చేయడం జరిగినది. ఇందులో స్టూడెంట్స్ అందరూ పాల్గొని మేము ఎటువంటి డ్రగ్స్ కి అలవాటు పడమని వారు సిగ్నేచర్ చేయడం జరిగినది.

## బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ డిజిటల్ మెంబర్‌షిప్ శిక్షణలో పాల్గొన్న కేటీఆర్



**కాజిపేట్ మండల్ జూన్22(ప్రభాతవార్త**

)మడికొండ,సత్యసాయి కన్వెన్షన్ నందు వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి. రమేష్ నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ,డిజిటల్ మెంబర్‌షిప్ (సభ్యత్వ నమోదు)సోషల్ మీడియా పై నిర్వహించిన శిక్షణ తరగతులలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం వచ్చింది. ఇంటింటా సంక్షోభం తెచ్చింది. పంటల కొనుగోళ్లపై రేవంత్ రెడ్డి రైతులకు మరణ శాసనం రాసిండు. ఒకప్పుడు కేంద్రం చెప్తే వినడానికి మోడీ బ్రోకరా అన్న రేవంత్ రెడ్డి, ఇప్పుడు అదే పని చేస్తున్నాడు. మోడీ చెప్పినంతనే పంట కొంటాం అంటున్నడు రేవంత్ రెడ్డి. వచ్చే సీజన్ నుంచి రైతన్నల పంటలు కొనే నాథుడే ఉండరు. రెండున్నర సంవత్స రాలలో తెలంగాణ రాష్ట్రానికి ఒక్క మంచి పని చేయలేదు కాంగ్రెస్. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సంక్షేమం. రెండున్నరేండ్ల కాంగ్రెస్ పాలనలో సంక్షోభం. వచ్చే ఐదేళ్లు కార్యకర్తల అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే బాధ్యత నేను తీసుకుంటానన్న కేటీఆర్. కార్యకర్తలను పార్టీ నేతలను వేధించే రేవంత్ రెడ్డి ముఠాను. కాంగ్రెస్ నేతలను, అధికారులను వదిలిపెట్టేదే లేదు అని హెచ్చరించిన కేటీఆర్, వర్ధన్నపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అరూరి. రమేష్ మాట్లాడుతూ పార్టీ, బలోపేతానికి డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలని, పిలుపునిచ్చారు. అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు సరైన అవగాహన కల్పించి, ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు, పార్టీ శ్రేణులు గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమై పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, టి. రాజయ్య, పెద్ది. సుదర్శన్ రెడ్డి, గండ్ర. వెంకటరమణ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు సతీష్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్ బాబు, బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, లలిత యాదవ్, మాజీ వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

## తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను నీరుకుళ్ళ లోనే కొనసాగించాలి

**...హనుమకొండలో భారీ ర్యాలీ.. కలెక్టర్‌కు వినతిపత్రం**



**ఆత్మకూర్ హనుమకొండ, ప్రభాతవార్త జూన్ 22:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను నీరుకుళ్ళ గ్రామం నుంచి పెద్దాపూర్ గ్రామానికి తరలించవద్దని డిమాండ్ చేస్తూ నీరుకుళ్ల, పెంచికలపేట, కేశవాపురం గ్రామాల ప్రజలు సోమవారం హనుమకొండలో భారీ ర్యాలీ నిర్వహించారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నీరుకుళ్ల గ్రామానికి కేటాయించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఇతర ప్రాంతానికి తరలించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హనుమకొండ కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి "మా బడి మాకే కావాలి", "తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను నీరుకుళ్లలోనే నిర్మించాలి", "గ్రామీణ విద్యార్థుల హక్కులను కాపాడాలి" అంటూ నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి, గతంలోనే నీరుకుళ్ల గ్రామానికి కేటాయించిన పాఠశాలను అదే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ పాఠశాల ద్వారా నీరుకుళ్ల, పెంచికలపేట, కేశవాపురం సహా పలు గ్రామాల పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే అవకాశం ఉందని పేర్కొన్నారు. పాఠశాలను పెద్దాపూర్‌కు తరలిస్తే వేలాది మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను నీరుకుళ్లలోనే నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒకే గ్రామానికి రెండు విద్యాసంస్థలా

**ఇప్పటికే గురుకులం ఉండగా తెలంగాణ పబ్లిక్ స్కూల్**

**కేటాయింపుపై ప్రశ్నలు**

**ఆత్మకూరు, ప్రభాతవార్త జూన్ 22:**

ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను కేటాయించడంపై నీరుకుళ్ల గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెద్దాపురం గ్రామానికి మహాత్మా జ్యోతిరావు ఫూలే గురుకుల విద్యాసంస్థ కేటాయించబడిందని, ఆ సంస్థకు సరైన భవనాలు కూడా లేక విద్యార్థులు అద్దె భవనాల్లో విద్యను అభ్యసిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మరో ప్రభుత్వ విద్యాసంస్థ అయిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను కూడా అదే గ్రామానికి కేటాయించడం ఎంతవరకు సమంజసమని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. మొదట నీరుకుళ్ల గ్రామానికి కేటాయించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను తర్వాత పెద్దాపురానికి తరలించడం వెనుక ఉన్న కారణాలను ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. నీరుకుళ్ల గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఇటీవల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి తమ అభ్యంతరాలను తెలియజేశారు. ఒకవైపు ఇప్పటికే ఉన్న గురుకుల విద్యాసంస్థ భవన సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, మరోవైపు కొత్త విద్యాసంస్థను కూడా అదే గ్రామానికి కేటాయించడం వల్ల పరిసర గ్రామాల విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను తిరిగి నీరుకుళ్ల గ్రామంలోనే ఏర్పాటు చేసి, గతంలో తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



వరంగల్ వార్త

# రికార్డు ల్లో పెద్దయ్య కుంట

**విచారణ లో చెరువు గా తేల్చిన అధికారులు**

**చెరువు ను ఆక్రమిస్తే ఊరుకునేది లేదు**

**అమ్మిన,కొనుగోలు చేసిన, ఆక్రమణ చేసిన నేరం**

**కలెక్టర్ ఆదేశాలతో చర్యలకు సిద్ధం**

**తహసిల్దార్ ఇక్బాల్,డిఈ మదుసుదన్ రెడ్డి**

**వార్త కథనంతో ముందు అడుగులు**

వరంగల్ సిటి జూన్22 ప్రభాతవార్త



పెద్దయ్య కుంట చెరువు ఆక్రమణ పై అధికారులు వేగం పెంచారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాలతో ఆక్రమణ పై పూర్తి స్థాయిలో విచారణ చెపుతున్నట్టు తెలిపారు.ఖిలా వరంగల్ మండలం నక్కలపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 4 లో 28 ఎకరాల 32 గుంటలు విస్తీర్ణం లో పెద్దయ్య కుంట చెరువు పై జరుగుతున్న ఆక్రమణ పై వార్త జాతీయ దినపత్రిక లో వచ్చిన కథనం పై గ్రామస్తులు ముందు అడుగు వేశారు. గ్రామస్తులందరు ఏకమై కలెక్టర్ కు పెద్దయ్య కుంట చెరువు ఆక్రమణ పై వినతిపత్రం రూపంలో పూర్తి వివరాలను సమర్పించారు.దానితో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రంగంలోకి దిగి నక్కలపల్లి లో చెరువు ఆక్రమణ పై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని సంబంధిత రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. దానితో శుక్రవారం ఇరిగేషన్ ఎఈ,సోమవారం ఖిలా వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్,ఇరిగేషన్ అధికారి మధుసుదన్ రెడ్డి లు ప్రత్యక్ష విచారణ చేపట్టారు.సంబందిత అధికారులతో జరిపిన విచారణ లో రికార్డుల ప్రకారం పెద్దయ్య కుంట గా వారు తేల్చారు.అలాగే పెద్దయ్య కుంట ను ఎవరు ఆక్రమించిన, అమ్మిన,కొనుగోలు చేసిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అంతేకాకుండా కుంట లో నీరు నిల్వ ఉన్నప్పుడు,దానిపై ఆధారపడిన రైతులు వాడుకుంటారని,నీటి నిల్వ లేనప్పుడు మాత్రమే చెరువు లో భూములు కలిగివున్న రైతులు పంటలు వేసుకోవాలని వారు సూచించారు. అలాగే పెద్దయ్య కుంట చెరువు ఆక్రమించడానికి చేసిన ఏర్పాట్ల ను తొలగించడానికి త్వరలో కార్యాచరణ సిద్ధం చేస్తామని తెలిపినట్టు సమాచారం.

## దేవాదాయ సెల్ వరంగల్ జిల్లా కన్వీనర్ గా శ్రీ మడిపల్లి నాగరాజు

వరంగల్ జూన్ 23 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ దేవాదాయ సెల్ వరంగల్ జిల్లా కన్వీనర్ గా మడిపల్లి నాగరాజు గౌడ్ నియమితులయ్యారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. పార్టీ అనుబంధ సంస్థల్లో పని చేసిన ఆయనకు రాష్ట్ర పార్టీ గుర్తించి ఈ అవకాశాన్ని కల్పించిందని ఈ సందర్భంగా నాగరాజు తెలిపారు. తనకు ఇచ్చిన భాద్యతను త్రికరణ శుద్ధితో నిర్వహిస్తానని, జిల్లాలోని ఆలయాలకు జరుగుతున్న నష్టాన్ని అన్యాయాన్ని ఖండిస్తూ ధర్మాన్ని కాపాడే ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ నియమకానికి సహకరించిన జిల్లా నాయకులకు, రాష్ట్ర నాయకులకు, రాష్ట్ర దేవాదాయ సెల్ జాయింట్ కన్వీనర్ దేవి ప్రసాద్, రాష్ట్ర జాయింట్ కన్వీనర్ రామ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేసారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మిద్దాం

**ఏయస్సై మనోహర్ రావు పిలుపు**

ప్రభాత వార్త పర్వతగిరి:



వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో సోమ వారం రోజున యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పర్వతగిరి ఏయస్సై మనోహర్ రావు పిలుపునిచ్చారు. ప్రపంచ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని స్థానిక జడ్పీహెచ్ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఖిఈగల్ ఫోర్స్ఖి తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

**చదువు కన్నా సంస్కారం మిన్న**
**ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పాక రమేష్**

జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పాక రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో చదువు కన్నా సంస్కారం,క్రమశిక్షణ ఎంతో మిన్న అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడం ఎంత ముఖ్యమో, వారు డ్రగ్స్, మద్యపానం, ధూమపానం లాంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా చూసుకోవడం కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. విద్యార్థులు తప్పుడు స్నేహితులను ఎంచుకుని తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని హితవు పలికారు. ఖిక్రమశిక్షణకు మాతృభాష మోనంఖి అని పేర్కొంటూ, విద్యార్థులు నిశ్శబ్దంగా, ఏకాగ్రతతో ఉంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఈగల్ ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ లు రమేష్, కభీర్, శ్రావణ్ రెడ్డి లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల కేంద్రం చేయాలని కేటిఆర్ కు వినతిపత్రం

వరంగల్ సిటి జూన్22 ప్రభాతవార్త



మామునూరు మండల కేంద్రం చేయాలని వర్దన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అధ్వర్యంలో మండల సాధన కమిటీ బి ఆర్ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కు వినతి పత్రం సమర్పించారు. సోమవారం మడికొండ రాంనగర్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆధ్వర్యంలో కేటీఆర్ ను కలిసి మామునూరు గ్రామ సమస్యలపై,గత 100 సంవత్సరాలుగా జరిగిన నష్టం పై క్లుప్తంగా వివరించారు. మండల ఏర్పాటు కు కృషి చేయాలని కోరారు. ఎల్లావుల లలిత యాదవ్, భూంపెల్లి జయశంకర్,మాచర్ల కుమారస్వామి, ఎండి జమీరుద్దీన్,నోముల హనుమాన్ రెడ్డి,కలకోట్ల అనంత్,నల్ల తీగల కోటేశ్వర్,మేకల రాణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వన్నాల ఇంటికి ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి

**తేనేటి విందులో పాల్గొన్న ఉమ్మడి జిల్లా బిజెపి నేతలు**

వరంగల్ జూన్ 22 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ హన్మకొండ లోని తన ఇంటికి ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి తేనెటి విందులో పాల్గొన్నారు. సోమవారం హన్మకొండలో ఎన్.డి.ఏ (విదీతి) ప్రభుత్వం 12 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఇంటెలెక్చ్యువల్ సమావేశనికి అయన ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్బంగా డా.వన్నాల వెంకట రమణ ఆహ్వానం మేరకు స్వగృహానికి తేనీటి విందుకు హాజరయ్యారు. అనంతరం వన్నాల వెంకట రమణ వారి కుటుంబ సభ్యులు పైడి రాకేష్ రెడ్డిని శాలువాతో సన్మానించి భద్రకాళి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ తేనెటి విందులో మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మ రావు, మాజీ మేయర్ టి. రాజేశ్వర్ రావు, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ, రాష్ట్ర నాయకులు కన్నెబోయిన రాజు యాదవ్, కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాది తిరుపతి రెడ్డి, వరంగల్ కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్ధం నరేష్, జిల్లా నాయకులు త్రిలోక్, రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బిఎల్ఎల మీటింగ్‌కు మీనాక్షినటరాజన్

**హాజరైన రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,**

**ఘనంగా స్వాగతం పలికిన జిల్లా గౌడ సంఘం నాయకులు**

వరంగల్ జూన్ 23 ప్రభాతవార్త



వరంగల్ మహా నగరంలో జరిగిన బిఎల్ఎ ల మీటింగ్ కు రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. సోమవారం నగరంలోని ఓ వేడుకల మందిరంలో నిర్వహించిన బిఎల్ఎ ల మీటింగ్ కు ఎజెంట్లను ఉద్దేసించి వారు మాట్లాడారు. పార్టీ బలోపేతానికి అభివృద్ధికి బూత్ లెవల్ ఎజెంట్ల కృషి అమూల్యమైనదని అన్నారు. కష్టపడి పని చేసే ప్రతీ కార్యకర్తకు పార్టీలో సముచిత గౌరవం దక్కుతుందని అన్నారు. పార్టీలో అంతర్గత కలహాలు ఏవి ఉన్నా పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆ విషయమై అధిష్టానం చూసు కుంటుందని తెలిపారు. పార్టీ సీనియర్ల పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని త్వరలో అందరికీ సముచిత న్యాయం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, హన్మకొండ జిల్లా అధ్యక్షులు కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు అయూబ్, సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, ఆరెల్లి రవి, గౌడ సంఘం నాయకులు పార్టీ శ్రేణులు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల చెంతకు విత్తనాలు

**మండల వ్యవసాయ అధికారి విజ్ఞాన్**

వరంగల్ సిటి జూన్22 ప్రభాతవార్త

ప్రస్తుత వానాకాలం సాగు సీజన్ ప్రారంభమైన తరుణంలో రైతులకు రవాణా శ్రమ,అదనపు ఖర్చులు తప్పించి,గ్రామాల్లోని రైతుల చెంతకు నాణ్యమైన విత్తనాలను తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.రైతులు విత్తనాల కోసం ఇబ్బంది పడే అవసరం లేకుండా నేరుగా స్థానిక రైతు వేదికల ద్వారానే విత్తనాలు విక్రయించేలా వ్యవసాయ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.మంగళవారం బొల్లికుంట గ్రామంలో శ్రీకారం చుట్టనున్నారు. రైతులకు రకరకాల బ్రాండ్లు,నాణ్యమైన విత్తన రకాలు ఒకే చోట లభించేలా ప్రభుత్వ సమన్వయంతో వివిధ విత్తన డీలర్లు ప్రత్యేక విక్రయ స్టాళ్లను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు.రైతు వేదిక వద్ద రైతులకు అవసరమైన విత్తన రకాలను విక్రయిస్తారని



తెలిపారు.అనంతరం ఖిలా వరంగల్ మండలంలోని అన్ని రైతు వేదికలలో ఇదే విధానంలో పూర్తిస్థాయిలో విత్తన విక్రయాలు మొదలవుతాయని ఎఓ తెలియజేశారు.రైతుల సౌకర్యార్థం ఈ ప్రత్యేక విక్రయాల డ్రైవ్ వారం రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగు తుందని స్పష్టం చేశారు.రైతాంగమంతా సుదూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడకుండా స్టాళ్ల ద్వారా నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసే ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జి విజ్ఞాన్ మండల వ్యవసాయ అధికారి కోరారు.

# అర్హులైన వారికి గృహసౌకర్యం కల్పించడమే లక్ష్యం

## - ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఇందిరమ్మ ఇళ్లపథకం ద్వారా ప్రతీఅర్హులైన కుటుంబానికి గృహసౌకర్యం కల్పించడమే లక్ష్యమని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, రెండోవిడత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఇంజినీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాలవారీగా ఇందిరమ్మ ఇళ్లనిర్మాణాల పురోగతిని క్షుణ్ణంగా సమీక్షిస్తూ, మొదటి విడతలో మంజూరైన 3,500ఇళ్ల నిర్మాణాలను వేగవంతంచేసి త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు .రెండోవిడతలో నియోజకవర్గానికి 2వేల ఇళ్లు మంజూరైన నేపథ్యంలో అర్హులఎంపికలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ప్రస్తుతం గుడిసెల్లో, పెంకుటింట్లో, రేకులషెడ్లలో నివసిస్తున్న వారితోపాటు అద్దెఇళ్లలో జీవనం సాగిస్తున్న పేదకుటుంబాలకు ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. ఎంపిక ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిజమైన అర్హులను గుర్తించాలన్నారు.అదేవిధంగా ప్రభుత్వ భూములు, వివాదాస్పద భూములను గుర్తించి, అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మార్క్‌చేయని ఇళ్లు, మార్క్ చేసినప్పటికీ ఇంకా నిర్మాణాలు ప్రారంభం కాని ఇళ్ల వివరాలను వెంటనే అందజేయాలని అధికారులను ఆదేశించారు. సంచార జాతులకు చెందిన నిరుపేద కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించి, గృహసౌకర్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**- నిబద్ధత అంకితభావంతో పనిచేయాలి..: కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ**

ధాన్యంకొనుగోలు ప్రక్రియలో అధికారులు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పని చేసి రాష్ట్రంలో జిల్లాకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని, అదే నిబద్ధత, అంకితభావంతో ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ సూచించారు.ఇందిరమ్మ ఇళ్లపథకం అమలులో పారదర్శకత, జవాబుదారీతనం, వేగం ఉండేలా అధికారులు కృషిచేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సమయానికి పూర్తిచేసే దిశగా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.సమీక్ష సమావేశంలో ఘనపూర్ మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, సీఈఓ రంగారావు, జనగామ, హన్మకొండ గృహనిర్మాణ శాఖ పీడీలు మాతృనాయక్, నియోజకవర్గ పరిధిలోని తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరుద్ర వచ్చినా కానరాని వర్షాలు..!

## - రైతన్నల కళ్లల్లో ఆందోళన
## - వాన కోసం రైతన్నల ఎదురుచూపులు



**బచ్చన్నపేట, జూన్ 22 ప్రభాతవార్త :**

ఆరుద్ర కార్తె వచ్చేసింది... సాధారణంగా రైతాంగం ఎంతో ఆశగా ఎదురుచూసే ఆరుద్ర వానలు కురిసే సమయం ఇది. కానీ ఈసారి ఆకాశం మేఘాలతో కమ్ముకున్నా చినుకు కూడా పడకపోవడంతో బచ్చన్నపేట మండల రైతన్నలగుండెల్లో ఆందోళన ముసురుకుంది. వర్షాలు కురుస్తాయని ఆశతో పొలాలను దున్ని, విత్తనాలు సిద్ధంచేసుకున్న రైతులు ఇప్పుడు ఆకాశంవైపు ఆశగా చూస్తున్నారు. మండలంలోని పలుగ్రామాల్లో రైతులు ఇప్పటికే వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. కొందరు విత్తనాలు కొనుగోలుచేసి ఇంటివద్ద నిల్వ చేసుకోగా, మరికొందరు అప్పులుచేసి ఎరువులు తెచ్చుకున్నారు. అయితే వర్షాలు లేకపోవడంతో విత్తనాలు వేయాలా వద్దా అనే సందిగ్ధంలో ఉన్నారు. ఆలస్యమైతే పంట దిగుబడిపై ప్రభావం పడుతుందనే భయం వారిని వెంటాడుతోంది. గత కొద్దిరోజులుగా ఎండ తీవ్రత కొనసాగుతుండటంతో భూమిలో తేమ పూర్తిగా తగ్గిపోయింది. చెరువులు, కుంటలు నీటి జాడ లేక వెలవెలబోతుండగా, పశువులకు తాగునీటి సమస్యకూడా తలెత్తుతోంది. వర్షాధార వ్యవసాయంపైనే ఆధారపడిన ఈ ప్రాంత రైతులకు ప్రతీరోజు ఆందోళనగా మారుతోంది. ఆరుద్రలో వానలు పడితేనే పంటలు సకాలంలో వేయగలం. ఈసారి ఇంకా వానజాడ కనిపించడం లేదు. అప్పులుచేసి విత్తనాలు తెచ్చుకున్నాం. వర్షం పడకపోతే పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వ్యవసాయ నిపుణులు కూడా రాబోయే రోజుల్లో వర్షాలు కురిస్తేనే ఖరీఫ్ సాగు ఊపందుకుంటుందని చెబుతున్నారు. మరోవైపు వాతావరణం మారుతుందనే ఆశతో రైతులు ప్రతిరోజూ ఆకాశంవైపు చూస్తున్నారు. ప్రస్తుతం బచ్చన్నపేట మండల రైతాంగం పరిస్థితి ఇదే... వానకోసం ఆశగా ఎదురుచూపులు, గుండెల్లో ఆందోళన, కళ్లల్లో కన్నీటి వ్యథ.

# నాణ్యమైన విత్తనం అధిక దిగుబడి



**తరిగొప్పుల, జూన్ 22 ప్రభాతవార్త :**

ఖరీఫ్ సీజన్‌కు ముందు మండలరైతుల కోసం వ్యవసాయశాఖ విత్తన మేళాను ఏర్పాటుచేసింది. ఈనెల 23మంగళవారం నుండి 30వ తేదీవరకు తరిగొప్పుల మండలకేంద్రంలోని రైతువేదికతో పాటు అబ్దుల్‌నాగారం గ్రామ రైతువేదికల వద్ద విత్తనమేళా నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పి.మురళిబాబు సోమవారం తెలిపారు. ఈ మేళాలో రైతులకు అన్నిరకాల నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వరి, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు, చిరుధాన్యాల విత్తనాలను రైతులు నేరుగా కొనుగోలు చేసుకోవచ్చన్నారు. ఈమేళాలో వ్యవసాయ అధికారులు నానోయూరియా ప్లస్, నానో డీఏపీ వినియోగం, సమతుల్య ఎరువుల యాజమాన్యం, పంటల వైవిధ్యీకరణ, నాణ్యమైన విత్తనఎంపిక, కొత్తసాగు పద్ధతులపై రైతులకు క్షేత్రస్థాయి అవగాహన కల్పిస్తారని వెల్లడించారు. మండల రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తరిగొప్పుల లేదా అబ్దుల్‌నాగారం రైతువేదికల వద్ద జరిగే విత్తనమేళాకు హాజరై నాణ్యమైన విత్తనాలు తీసుకుని అధిక దిగుబడులు సాధించాలని తెలిపారు.

**- రైతు వేదికలో విత్తనమేళ..:**

నర్మెటల్లోని రైతువేదికలో నేటినుండి ఈనెల 30వరకు విత్తనమేల కార్యక్రమం నిర్వహించబడుతుందని ఏవో మురళి సోమవారం తెలిపారు. వరి, పత్తి, పప్పు ధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు, చిరుధాన్యాలు అందుబాటులో ఉంటాయని రైతులు తమఅవసరాలకు అనుగుణంగా కొనుగోలు చేయవచ్చని తెలిపారు. నానో యూరియా ప్లస్‌నానో డిఏపి వినియోగం సమతుల్య ఎరువుల యాజమాన్యం మట్టిపరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, పంటల వైవిధ్య కరణ ధ్రువీకరించిన విత్తనాల ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులను సాధించాలని కోరారు.

# జనగామ



## ప్రజాసమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం



**జనగామ, జూన్ 22 ప్రభాతవార్త :**

ప్రజాసమస్యల సత్వరపరిష్కారమే ప్రభుత్వధ్యేయం అని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ స్పష్టంచేశారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన "ప్రజావాణి" కార్యక్రమం ద్వారా ప్రజలనుంచి అదనపు కలెక్టర్ బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన ప్రజలనుంచి కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులను తీసుకుంటూ వారిసమస్యల తక్షణపరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీచేశారు.ప్రజా సమస్యలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని, పెండింగ్‌లో లేకుండా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, పారదర్శకంగా ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం అని స్పష్టం చేశారు.ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, అర్జీలను త్వరగా పరిష్క రించాలని, సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులకు సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 518దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో జెడ్పీ సీఈవో రంగారావు, డీఆర్డీఓ భాస్కర్, గృహనిర్మాణ శాఖ పీడీ మాతృనాయక్, వివిధ శాఖల జిల్లాఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన
## - డీసీపీ రాజమహేంద్రనాయక్

**జనగామ టౌన్, జూన్ 22 ప్రభాతవార్త :**

సమాజంలో క్యాన్సర్‌లాగా వ్యాపిస్తున్న మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతీఒక్కరూ నడుం బిగించాలని జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ పిలుపునిచ్చారు. సోమవారం ధర్మకంచ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో ప్రభుత్వ జూనియర్‌కళాశాల విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాల నిర్మూలనపై ఒక భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీపీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగంవల్ల యువత భవిష్యత్తు నాశనమవుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. మత్తుపదార్థాల వల్ల ఆరోగ్యం క్షీణించడమే కాకుండా, కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, సమాజంలో నేరాలు పెరుగుతున్నాయని ఆయన తీవ్ర ప్రభావాలను వివరించారు. విద్యార్థిదశ నుంచే చెడుస్నేహాలకు లోనుకాకుండా, క్రమశిక్షణతో చదువుపై దృష్టిసారించి ఉన్నతశిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఒకవేళ ఎవరైనా తెలియక మాదకద్రవ్యాల వ్యసనానికి గురైనవారు సరైన కౌన్సిలింగ్ కుటుంబ సభ్యుల సహకారం, పునరావాస కేంద్రాల ద్వారా పూర్తిగా కోలుకుని సాధారణ జీవితం గడపవచ్చునని తెలిపారు. సీఐ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాల రవాణా లేదా వినియోగానికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీఇచ్చారు. ప్రతి విద్యార్థి తన కుటుంబ సభ్యుల్లో, స్నేహితుల్లో డ్రగ్స్‌వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించి బాధ్యతాయుతంగా నడుచుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది, ధర్మకంచ జడ్పీహెచ్ఎస్ పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.






# పెండింగ్ ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలి

**నర్సంపేట,జూన్ 22,ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.సోమవారం వరంగల్ జిల్లా అబ్కారి శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ జి.సరితకు పెండింగ్ ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కో రుతూ మోకుదెబ్బ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రమాదవశాత్తు తాటి చెట్లపై నుంచి పడి చనిపోయిన,తీవ్రంగా గాయపడిన గీత కార్మికులకు చెలించాల్సిన ఎక్స్ గ్రేషియా ఏడు కోట్ల రూపాయలు పెండింగ్‌లో



ఉండన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మూడేళ్లగా తాటి చెట్ల పై నుంచి పడి చనిపోయిన వారికీ బీసీ కార్పొరేషన్ నుంచి ఇచ్చే 25 వేలు, గాయపడిన గీత కార్మికులకు ఇచ్చే హాస్పిటల్ ఖర్చులు పదిహేను వేలు చెల్లించడం లేదన్నారు.వీటితో పాటు అబ్కారి శాఖ నుండి ఇచ్చే ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం లేదని రమేష్ గౌడ్ ఆరోపించారు.ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్, అబ్కారి శాఖ నుండి పెండింగ్ నిధులు మంజూరు చేయాలని,ఏజెన్సీ ఏరియాలో రద్దయిన సొసైటీలను పునరుద్దరించాలని,గీత కార్మికులకు ద్వి చక్ర వాహనాలు ఇవ్వాలని,గౌడ కులస్తులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గొప్పగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి శీలం వీరన్న గౌడ్,నాయకులు కందుకూరి వెంకటేశ్వర్లు (బాబు )గౌడ్, సట్ల సురేష్ గౌడ్, కందుకూరి అశోక్ గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలి

**నర్సంపేట,జూన్ 22,ప్రభాతవార్త**

నకిలీ విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు అన్నారు.సోమవారం నకిలీ విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలని రెవిన్యూ డివిజనల్ అధికారి నర్సంపేటకి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన నర్సంపేట మండలం ఇటికాలపల్లి గ్రామంలో ఆడ మగ వరి విత్తనాలు వివి ఆర్ 106 రకం ధనుక కంపెనీకి చెందినవి చెన్నారావుపేట మండలం బోజెరు గ్రామానికి చెందిన రాధారావు బిక్షపతి ఇటికాలపెల్లి గ్రామానికి చెందిన కూకట్ల కుమారస్వామిని మధ్యవర్తిగా నియమించుకొని 18 మంది రైతులకు 40 ఎకరాలకు సరిపడా విత్తనాలు



ఇచ్చినారు.విత్తనాలు ఇస్తున్న సందర్భంలో ఎకరానికి 12 క్వింటాల పైన దిగుబడి వస్తుందని,ఇట్టి ధాన్యాన్ని పదివేల రూపాయలకు క్వింటాల్ చొప్పున తామే ఖరీదు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారన్నారు. ఒకవేళ పంట దిగుబడి తక్కువగా వచ్చినచో ఎకరానికి 60వేల రూపాయల చొప్పున నష్టపరిహారము చెల్లిస్తామని ఒప్పందం చేసుకొన్నైనది.పంట సాగు కంపెనీ సలహా మేరకు చేయనైనది.కానీ పంట నూర్పిడి చేయగా ఎకరానికి నాలుగు,ఐదు క్వింటాలు మాత్రమే దిగుబడి వచ్చినాది ఒప్పందం ప్రకారము మాకు నష్టపరిహారము చెల్లించాలని సదర్ విత్తన సరఫరాదారులు రైతులు అడగ్గా ఏవో కుంటి సాకులు చెబుతూ నష్టపరిహారం ఇవ్వడానికి నిరాకరిస్తున్నారన్నారు. కావున నకిలీ విత్తనాలు సరఫరా చేసిన కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు ఒప్పందం ప్రకారము ఎకరానికి 60 వేల రూపాయల చొప్పున నష్టపరిహారము ఇప్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎస్కె అన్వర్,ఎస్కె రహీం,బొడిగ శ్రీను,పిట్టల రవి, గోనె పెద్ద మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామికి జన్మదిన వేడుకలు

**నర్సంపేట,జూన్ 22,ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలో సోమవారం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో ఉత్తర నక్షత్ర 17వ జన్మదిన వేడుకలు అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి ఘనంగా పడిపూజ మహోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఇప్పటికీ 17 జన్మదిన వసంతాలు ఉత్తరా నక్షత్రంలో అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి ఘనంగా పడిపూజ మహోత్సవంతో మహా అన్నదాన ప్రసాద వితరణ చేయడం భక్తుల ఆదరణ అభిమానం అని తెలుపుతూ వరంగల్ వాస్తవ్యులు దేశు సంపత్ రాధిక దంపతులు పూర్తిస్థాయిలో పడిపూజ మహోత్సవంలో పాల్గొనగా ఆలయ అర్చకులు శివాంకిత్ ఫాన్స్ బృందం గురుస్వాములు పడిపూజ అలంకరణ ఏర్పాటు చేయగా ఆలయ అధ్యక్షులు జ్యోతి ప్రజలను తో గణపతి పూజ మొదలుకొని



సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పూజలు నిర్వహించగా అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి పంచామృతం 18 కలశాల గంగాభిషేకం మరియు చందనం విభూతి పాలు నెయ్యి తేనే పెరుగులతో అభిషేకం నిర్వహించగా స్వామి వారిని పల్లకిలో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తూ 18 పదినిమిట్టాంబడి పై జ్యోతులు వెలిగిస్తూ స్వామివారికి నైవేద్యం సమర్పించగా జూలై 19 సంధ్యా పంచమి ఆదివారం అయ్యప్ప స్వామికి 18వ జన్మ దిన వేడుక నిర్వహణలో ప్రధాన జ్యోతి ప్రజ్వాలనలో భక్తులందరూ పాల్గొని ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ పడిపూజ బాధ్యులకు ఆలయం నుండి ఘనంగా సత్కరించి భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్, అధ్యక్షులు సైఫా సురేష్ కోశాధికారి దొడ్డ రవీందర్,మాదారపు చంద్రశేఖరం,ఇరుకుల్ల వీరలింగం,వబ్బా రమేష్,దుబ్బా రమేష్,చెకిలం కృష్ణమూర్తి, శ్రీరాముల శంకరయ్య,శ్రీరాం కిరణ్, ఇరుకుల్లా శ్రీనివాస్, వజినేపల్లి శ్రీనివాస్, పాలకుర్తి శ్రీనివాస్ అనంతుల రామనారాయణ, దొడ్డ వేణు మనోహర్ ఆకుల ప్రభాకర్ మల్యాల రాజు ప్రవీణ్ ప్రతాపని శ్రీకాంత్ స్వాతి, సైఫా రవి సౌందర్య, గురుస్వాములు సంజీవరావు, నాగరాజు, ఆలయ మేనేజర్ దేశి రాము, ఆలయ కమిటీ బృందంతో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

**దుగ్గొండి, జూన్ 22, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, మందులు అందిస్తారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్కారు దావఖానలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామన్నారు. రాభోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కాల్చివడపోసిన నీరు త్రాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి,



హెచ్ఈవో గౌసొద్దిన్, స్టాఫ్ నర్సు జ్యోతి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఎల్టి స్వప్న, ఏఎన్ఎంలు సరస్వతి, విజయలక్ష్మి, ప్రభావతి, సునిత, సరిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అహంకారపూరిత మాటలకు చరమగీతం

## పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయి



**నర్సంపేట,జూన్ 22,ప్రభాతవార్త**

అహంకారపూరిత మాటలకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అని పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తడిగొప్పుల మల్లేష్ అన్నారు.వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాల్సిందిగా డిమాండ్ చేశారు..గత రెండు రోజుల క్రితం వరంగల్ హనుమకొండ జిల్లాలలో జెండా పండుగకు సంబంధించిన కార్యక్రమాలలో పాల్గొన్నటువంటి కవిత హనుమకొండలో ఏర్పాటు చేసినటువంటి ప్రెస్మీట్లో వరంగల్ అభివృద్ధి అట్టడుగు స్థాయిలో ఉంది హైదరాబాద్ మహానగరం తర్వాత తెలంగాణకు రెండో రాజధానిగా చెప్పుకునేటువంటి అన్ని అర్హతలు,చరిత్ర కలిగినటువంటి వరంగల్ నగరాన్ని అభివృద్ధి దిశలో తీసుకుపోవడంలో ప్రస్తుత అధికార పార్టీ సరియైనటువంటి చర్యలు చేపట్టడం లేదు అని చెప్పడం జరిగిందన్నారు.ఆ విషయాన్ని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వక్రీకరిస్తూ వ్యక్తిగత దూషణలు చేయడం హాస్యాస్పదమన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**నర్సంపేట,జూన్ 22,ప్రభాతవార్త**



మృతుడి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. నర్సంపేట మున్సిపాలిటీ 30వ వార్డు కౌన్సిలర్ మాదాసి రవి తండ్రి కీ.శే.మాదాసి సారయ్య అనారోగ్యంతో మరణించగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. కీ.శే. సారయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ బత్తిని రాజేందర్,పట్టణ అధ్యక్షుడు పంబి వంశీ,కోల చరణ్,చిప్ప నాగ మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి



**నెక్కొండ, జూన్ 22, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని అంతర్జాతీయ హరిత మిత్ర అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య అన్నారు. సోమవారం మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద చెరువు కట్టకు ఇరువైపులా ముందు తరాలకు ఉపయోగపడానికి మర్రి రావి జువ్వి వేప కానుగ వెదురు చీమ చింత అల్ల నేరేడు 50 మొక్కలను వనప్రేమి సమ్మయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటి వన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తాడిపర్తి నాగేంద్రమ్మ, మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ కొరకు పరితపిస్తూ నిరంతరం మొక్కలు నాటి చెట్లను పెంచడం ఇతని సేవ ముందు తరాలకు గొప్ప వరమని సమ్మయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్లు పడిగపాటి శివ పార్వతి, లక్ష్మి, కళ్లెం జయమ్మ, కొల్లూరి ఉప్పలమ్మ, నాలం భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో బొగ్గు రవాణా అత్యంత పారదర్శకంగా నిర్వహించబడుతుంది

## సింగరేణి డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) వెంకన్న జాదవ్

భూపాలపల్లి, జూన్ 22, ప్రభాతవార్త

సింగరేణిలో బొగ్గు రవాణా అత్యంత పారదర్శకంగా నిర్వహించబడుతుందని ఆ సంస్థ డైరెక్టర్ (కోల్ మూమెంట్) వెంకన్న జాదవ్ స్పష్టం చేశారు. భూపాలపల్లి ఏరియాలో సోమవారం డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) వెంకన్న జాదవ్, ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డితో కలిసి పర్యటించారు. ముందుగా ఓసీ2 ఉపరితల గనిలోని లోడింగ్ బంకర్‌ను పరిశీలించి, అక్కడి కార్యకలాపాలను సమీక్షి ంచారు. గనిలో పనిచేస్తున్న సిబ్బందిని వారి విధులు, బొగ్గు లోడింగ్ ప్రక్రియ, భద్రతా చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం భూపాలపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) వెంకన్న జాదవ్ మాట్లాడుతూ సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నుంచి వినియోగదారుడి వద్దకు చేరే వరకు ప్రతి దశను అత్యంత పకడ్బందీగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పర్యవేక్షి స్తున్నామని తెలిపారు. ఇటీవల కొన్ని మీడియా వేదికల్లో సింగరేణి బొగ్గు చోరీకి గురవుతోందని, బొగ్గు కనిపించడం లేదని వస్తున్న కథనాల్లో ఎలాంటి వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. సంస్థలో



బొగ్గు ఉత్పత్తి, నిల్వలు, రవాణా, విక్రయాలకు సంబంధించిన అన్ని ప్రక్రియలు పూర్తిగా డిజిటల్ వ్యవస్థల ఆధారంగా నిర్వహించ బడుతున్నాయని పేర్కొన్నారు. గనుల్లో బొగ్గు ఉత్పత్తి అయిన క్షణం నుంచి వినియోగదారుడి వద్దకు చేరే వరకు ప్రతి టన్ను బొగ్గుకు సంబంధించిన సమాచారం శాప్, కోల్ నెట్ తదితర ఆన్‌లైన్ వ్యవస్థల ద్వారా నమోదు అవుతుందని తెలిపారు. సింగరేణిలో ఉత్పత్తి అయ్యే బొగ్గులో సుమారు 85 శాతం రైల్వే మార్గం ద్వారా, మిగిలిన 15 శాతం రోడ్డు మార్గం ద్వారా సరఫరా చేస్తున్నామని చెప్పారు. రోడ్డు మార్గంలో బొగ్గు రవాణా చేసే ప్రతి వాహనాన్ని ఎలక్ట్రానిక్ వెయిబ్రిడ్జ్‌ల వద్ద తూకం వేస్తున్నామని, ఆర్ ఎఫ్ ఐ డి ఆధారిత బూమ్ బ్యారియర్లు, జీపీఎస్, జీపీఆర్ఎస్ ట్రాకింగ్, జియోఫెన్సింగ్ వ్యవస్థల ద్వారా వాహనాల కదలికలను నిరంతరం పర్యవేక్షి స్తున్నామని వివరించారు. అలాగే రైల్వే మార్గంలో ప్రతి వ్యాగన్‌కు సంబంధించిన లోడింగ్, డిస్పాచ్ వివరాలు డిజిటల్‌గా నమోదు అవుతున్నాయని తెలిపారు. గనులు, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లు, వెయిబ్రిడ్జ్‌లు, రైల్వే సైడింగ్‌లు, స్టాక్ యార్డులు, ప్రవేశ నిష్క్రమణ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, ఆర్ ఎఫ్ ఐ డి వ్యవస్థలు, చెక్‌పోస్టులు, ఫ్లయింగ్ స్క్వాడ్లు, భద్రతా సిబ్బంది 24 గంటలూ పర్యవేక్షణ నిర్వహిస్తున్నారని చెప్పారు. అదనంగా ఆకస్మిక తనిఖీలు, ప్రత్యేక గస్తీలు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఆర్ ఎఫ్ ఐ డి, జి పి ఎస్, సి సి టీవీ, కోర్నెట్, ఎలక్ట్రానిక్ వెయిబ్రిడ్జ్‌లు, హోలోగ్రామ్ చలానాలు, టాస్క్ ఫోర్స్ పర్యవేక్షణ, సింగరేణి సెక్యూరిటీ వ్యవస్థలు వంటి బహుళస్థాయి భద్రతా చర్యల మధ్య జరుగుతున్న బొగ్గు ఉత్పత్తిరవాణా ప్రక్రియలో బొగ్గు చోరీ లేదా బొగ్గు అదృశ్యమవడం వంటి ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని వెంకన్న జాదవ్ స్పష్టం చేశారు. సింగరేణి యాజమాన్యం పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణకు కట్టుబడి ఉందని, సంస్థపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని ఆయన పేర్కొన్నారు. బొగ్గు రవాణా వ్యవస్థను మరింత ఆధునీకరించేందుకు సంస్థ నిరంతరం చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేటీకే ఓ సి పీ టు ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్యామ్ సుందర్, డీజీఎం (క్వాలిటీ) కృష్ణ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్, ఎన్విరాల్మెంట్ ఆఫీసర్ టి. పోషమల్లు , గని మేనేజర్ రమాకాంత్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# పిడుగుపాటుతో చేతికి గాయం.

చిట్యాల, జూన్ 22 ప్రభాతవార్త:



మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన కర్నాల్ అనిల్ చేతిపై పిడుగు పడి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామంలో ఆదివారం రాత్రి వర్షం కురిసింది. ఇంట్లో ఉన్న అనిల్ ఇంటి కిటికీ వేస్తున్న క్రమంలో పిడుగు పడి చేతికి తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన గ్రామస్తులు 108 వాహనంలో మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సలహా మేరకు అనిల్ ను ఎంజీఎం కు తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పట్టణ కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, జూన్ 22, ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం భూపాలపల్లి పట్టణ కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పట్టణ అధ్యక్షుడిగా యాల్లా సురేందర్, ఉపాధ్యక్షులుగా మారెల్లి సేనాపతి, నూనె రాజు, కరాటే శీను, అంబాల సంపత్, బట్టు సంపత్, ప్రధాన కార్యదర్శిగా పోలవేణి అశోక్, కార్యదర్శులుగా కటకం సారంగపాణి, బొమ్మినేని సంతోష్, చిలుక నాగరాజు, గండిరాజు, ఆవుల తిరుపతి, కార్యనిర్వాహణ కార్యదర్శిగా మహమ్మద్ బాబర్ పాషా, మద్దెల విజయ్, సంయుక్త కార్యదర్శిగా మోతే రాజు, చింతల నరసయ్య కోశాధికారిగా కే టీ చిత్రజన్, అధికార ప్రతినిధిగా అమృత అశోక్, కార్యవర్గ సభ్యులుగా పైసరి రాజు, ఉల్లేరావు శేఖర్, భీమారం దేవేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సహాయ కార్యదర్శి మండల రవీందర్ రెడ్డి రాష్ట్ర నాయకులు పైడిపల్లి రమేష్ ఖ్యాత రాజు సాంబమూర్తి మేకల సంపత్ ముద్దమల్ల భార్గవ్ జిల్లా నాయకులు సూరా రాజేష్ బండారి రవి తెలిపారు.

# బదిలీ అధికారులకు ఘనంగా వీడ్కోలు

## మీ సేవలు ఆదర్శప్రాయం.. ఎంపీడీఓ సురేందర్..

మొగుళ్లపల్లి, జూన్ 22, ప్రభాత వార్త:



ఇటీవల జరిగిన ఉద్యోగుల సాధారణ బదిలీలలో భాగంగా మొగుళ్లపల్లి మండల పరిషత్ కార్యాలయం నుండి బదిలీపై వెళ్తున్న అధికారులకు ఘన వీడ్కోలు పలికారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఈ ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న టైపిస్ట్ ఎం.డి. జలీల్ భూపాలపల్లికి, అలాగే పంచాయతీ కార్యదర్శులు కె. సుజాత, యం సుమత రేగొండ మండలానికి బదిలీ అయ్యారు. ఎంపీడీవో సురేందర్, ఎంపీవో సుభాష్ చంద్రబోస్ ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న అధికారులను శాలువాలతో సత్కరించి, మొగుళ్లపల్లి మండలంలో వారు అందించిన సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో వారి అంకితభావం, క్రమశిక్షణ, ప్రజలకు అందించిన సేవలు అందరికీ ఆదర్శప్రాయమని వారు ప్రశంసించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న అధికారులు మాట్లాడుతూ.. తమ సేవా కాలంలో ఎంతగానో సహకరించిన ఉన్నతాధికారులకు, సహోద్యోగులకు మరియు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు, ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొగుళ్లపల్లి మోడల్ స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్లు

మొగుళ్లపల్లి, జూన్ 22, ప్రభాత వార్త:

మండలంలోని కొరికిశాల మోడల్ స్కూల్‌లో 202627 విద్యా సంవత్సరానికి గాను పలు తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తాళ్లపెల్లి రాకేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మృతి చెందిన డ్రాయింగ్ టీచర్ కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయం

మొగుళ్లపల్లి, జూన్ 22, ప్రభాత వార్త:



మొగుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డ్రాయింగ్ టీచర్ రేణిగుంట్ల చందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది కలిసి చందర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది చందాలు వేసి సేకరించిన రూ. 50,000/ ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. విద్యార్థులకు కళలపై ఆసక్తి పెంచిన ఉత్తమ గురువును కోల్పోవడం బాధాకరమని వారు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పింగళి విజయపాల్ రెడ్డి, ఎంఎస్ కోఆర్డినేటర్ చంద్రమౌళి, ఉపాధ్యాయులు వెంకన్న, కుమారస్వామి, ప్రవీణ్, అనిల్, రాజు, శ్రీకళ తదితరులు పాల్గొని, చందర్ సేవలను కొనియాడారు. తాము ఎల్లప్పుడూ ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# ఆర్టీఓ దుర్మరణంపై ప్రభుత్వం సీరియస్

## ఘటనపై విచారణకు ఆదేశం

## విచారణ అధికారిగా జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్

భూపాలపల్లి టౌన్, ప్రభాతవార్త, జూన్ 22:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్టీఓ మల్లోజు వెంకన్న బొగ్గు లారీ ఢీకొట్టి చనిపోవడంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయ్యింది. ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి నివేదిక అందించాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ రోడ్డు రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. విచారణ అధికారిగా జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ ను నియమిస్తూ సోమవారం ఆయన ఉత్తర్వులు వెలువరించారు. ఘటనపై సమగ్రంగా పూర్తి విచారణ జరిపి నివేదిక అందించాలని సూచించారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలి

## ఎస్సై పోచంపల్లి సతీష్...

## మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సు.

చిట్యాల, జూన్ 22 ప్రభాతవార్త:



డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్ఐ పోచంపల్లి సతీష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై పోచంపల్లి సతీష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, నేటి యువత నేటి బాల బాలికలు దేశానికి వెన్నుముక అని అన్నారు. భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. మాదకద్ర వ్యాల బారిన పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. డ్రగ్స్ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా కుటుంబాలు రోడ్డున పడతాయని హెచ్చరించారు. ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణ అలవర్చుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. చిన్నతనం నుంచే చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, ఉత్తమ లక్ష్యాలను ఎంచుకోవాలని కోరారు. డ్రగ్స్ నిర్మూలన కోసం తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ , ఈగిల్ ఫోర్స్ సంయుక్తంగా గట్టి చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. పాఠశాలలు, కళాశాల పరిసరాల్లో ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, లేదా మాదకద్రవ్యాల విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసినా వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి , స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి డ్రగ్స్ వ్యతిరేక అవగాహన పోస్టర్లను ఆవిష్కరించి, నినాదాల బోర్డులను ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది , పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకీకరణకు రూ.12కోట్లు మంజూరు

**-వరద ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి**

**-ఎమ్మెల్యే భూక్యా మురళినాయక్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటిలో వరద ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి డ్రైనేజీ ఆధునీకీకరణకై రూ.12కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ తెలిపారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో అనేక ఏళ్లుగా వరద నీరు కాలనీల్లో చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, గత పాలకులు వారి వ్యక్తిగత లాభాల కోసం ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క పని కూడా చేయలేదన్నారు. పట్టణ ప్రజలను గత కొన్ని సంవత్సరాలుగా వెంటాడుతున్న వరద నీటి కష్టాలకు చెక్ పెట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పట్టణంలోని వర్షపు నీరు సజావుగా బయటకు వెళ్లేందుకు శాస్త్రీయ పద్ధతిలో అత్యాధునిక స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనుల కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతిరమేష్, స్థానిక వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణజ్ఞానేశ్వర్, మున్సిపల్ డిఈ ఉపేందర్, వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ బకాయిలు విడుదల చేయాలి

మహబూబాబాద్ టౌన్, జూన్22, ప్రభాతవార్త:



పెన్షనర్స్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని విశ్రాంత ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ, గుగులోతు కిషన్నాయక్లు డిమాండ్ చేశారు. సోమవారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్కు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2024నుండి నేటి వరకు పెండింగ్ బకాయిలు, ఐదు డిఏలు, పీఆర్సీ ప్రకటన, హెల్త్కార్డులు జారీ చేయాలన్నారు. గత నెల నుండి పెన్షన్ డబ్బుల నుండి ప్రీమియం కట్ చేస్తున్నారని వాటికి సంబంధించిన హెల్త్కార్డులు నేటి వరకు ఇవ్వలేదని, ప్రధాన హాస్పిటల్స్ జాబితా కూడా ప్రకటించలేదని తెలిపారు. అనారోగ్య కారణాలతో హెల్త్కార్డులు లేకపోవడంలో వలన అనేక మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మేము దాచుకున్న డబ్బులు మాకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం అంధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయినా ప్రభుత్వంలో కనీస చలనం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్, గుదే చంద్రమౌళి, మురళీధరస్వామి, దర్గయ్య, వెంకన్న, నిరంజన్రెడ్డి, ఇమామ్, బాలాజీ, మైసయ్య పాల్గొన్నారు.

## ఎల్పిజి వినియోగదారులు ఈకెవైసి పూర్తి చేసుకోవాలి

**-ఎమ్మెల్యే భూక్యా మురళినాయక్**

మహబూబాబాద్ రూరల్, జూన్22, ప్రభాతవార్త:



ఎల్పిజి వినియోగదారులందరూ ఈకెవైసి పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే స్వయంగా హెచ్.పి గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి ఈకెవైసిని పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈకెవైసి పూర్తి చేసుకోవడం ద్వారా వినియోగదారులు గ్యాస్ సబ్సిడితో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పొందవచ్చన్నారు. జిల్లాలోని గ్యాస్ వినియోగదారులందరూ సమీపంలోని గ్యాస్ ఏజెన్సీ వెళ్లడం గాని, డెలివరీ బాయ్ను సంప్రదించి ఈకెవైసి చేసుకోవాలన్నారు. అలాగే హెచ్.పి పే మొబైల్ యాప్ డౌన్లోడ్ చేసుకొని ఇంటి వద్ద నుండే సులభంగా ఈకెవైసి ప్రక్రియను పూర్తి చేసుకోవాలన్నారు.

## ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై ఇవ్వాలి

గార్ల, జూన్22, ప్రభాతవార్త:




రైతులకు సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు పంపిణీ చేయాలని ఏఐకెఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మాట్లాడారు. వ్యవసాయ సీజన్ రైతులకు నాణ్యమైన విత్తనాలు దొరుకడం లేదని ఎరువులు, పురుగుమందులు కల్తీ అయ్యాయన్నారు. నరసింహన్ కమిటీ సిఫారసుల మేరకు బ్యాంకులలో వ్యవసాయ రంగానికి 18శాతం రుణాలు ఇవ్వడం లేదన్నారు. రైతుల పంటలకు ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరలు సహేతుకంగా లేవని ప్రభుత్వం సరైన గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. గతేడాది 38రకాల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని ఈ సంవత్సరం ఏడు రకాల ధాన్యాన్ని కూడ కొనడానికి అనేక కొర్రిలు పెడుతుందన్నారు. కల్తీకి పాల్పడుతున్న వ్యాపారస్థులపై పీడీయాక్టు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సక్రు, వీరభద్రం, మల్లేష్, మాన్య, మారుతి, శ్రీరాములు, పెంటయ్య, చిన్నబజారయ్య, వెంకటేశ్వర్లు, కృష్ణ, కొండలరావు, శ్రీశైలం, రవి, పుల్లయ్య, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలపై పోలీసుల మెరుపుదాడులు

**-ఎస్పీ చర్యలకు గ్రామస్థుల పాలాభిషేకం**

మరిపెడ, జూన్22, ప్రభాతవార్త:



మండలంలోని గుండెపూడి గ్రామంలో నకిలీ విత్తనాల విక్రయాలకు సంబంధించి వరుసగా వెలువడిన కథనాలకు స్పందించిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు మరిపెడ సీఐ పవన్కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు 30వేల విలువైన 24ప్యాకెట్ల నకిలీ విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకునానరు. నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు చేపట్టిన జిల్లా ఎస్పీ శబరీష్కు గుండెపూడి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ చర్యల్లో పాల్గొన్న మరిపెడ పోలీస్ సిబ్బందిని అభినందించి రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ఇలాంటి చర్యలను కొనసాగించాలని గ్రామస్థులు కోరారు.

## ప్రేమపేరుతో వేదించిన వ్యక్తిపై కేసు నమోదు

మరిపెడ, జూన్22, ప్రభాతవార్త:

మరిపెడ గ్రామానికి చెందిన ఓ యువతితో పరిచయాన్ని ఆసరగా చేసుకొని ఇన్స్టాగ్రామ్లో నకిలీ ఖాతాలు సృష్టించి సదరు యువతి ఫొటోలు, వీడియోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెడుతూ బెదిరింపులకు పాల్పడిన చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన జోసెఫ్పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఐటి చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ పవన్కుమార్ మాట్లాడుతూ మహిళలను ప్రేమపేరుతో వేదించడం, సోషల్ మీడియాలో వారి ఫొటోలను దుర్వినియోగానికి పాల్పడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## గ్రామపంచాయతీల పాలనపై వార్డు సభ్యులకు శిక్షణ

మరిపెడ, జూన్22, ప్రభాతవార్త:



మండలంలోని పురుషోత్తమాయగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రైతువేదికలో సోమవారం గ్రామపంచాయతీ వార్డు సభ్యుల ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీఓ సోంలాల్ పాల్గొని వార్డు సభ్యుల బాధ్యతలు, గ్రామాభివృద్ధిలో వారి పాత్ర, ప్రభుత్వ పథకాల అమలు, స్థానిక పాలనలో పాటించాల్సిన విధానాలపై అవగాహన కల్పించారు. ట్రైనర్లు రామోజి, దేవయ్య, పంచాయతీ కార్యదర్శులు అరుణ్జ్యోతి, వినోద్, ఉమేష్, రాజేంద్రప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్లు ఉమ, ఉమేష్, మునీర్తో పాటు ఆయా గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**-గార్ల,బయ్యారం సిఐ రవీందర్**

బయ్యారం, జూన్22, ప్రభాతవార్త:




అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బయ్యారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గార్ల,బయ్యారం సీఐ రవీందర్ సిబ్బందితో కలిసి పాఠశాల విద్యార్థులకు మత్తుపదార్థాలు, డ్రగ్స్ రహిత సమాజం కోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ చెడు సావాసాల వైపు వెళ్లకుండా యువత తమ బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. గ్రామంలో పాఠశాల పరిసర ప్రాంతాల్లో మత్తు పదార్థాల వినియోగిస్తున్న వారి సమాచారాన్ని పోలీసులకు తెలుపాలన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించినా వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలన్నారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అనంతరం మాదకద్రవ్యాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అవగాహన వాల్ పోస్టర్ను విద్యార్థుల చేత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలి

గార్ల, జూన్22, ప్రభాతవార్త:



వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తక్షణమే ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పార్టీ ఆధ్వర్యంలో ఎంపిడిఓ మంగమ్మకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాల కారణంగా గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు అంటు వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని అధికారులు స్పందించి ముందస్తుగా డ్రైనేజీలు శుభ్రం చేయించడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు ఫాగింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, హరినాయక్, శ్రీనివాస్, భీముడు, లోకేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా తెలంగాణ రక్షణ సేన

**ఇనుగుర్తిలో ఘనంగా**

**టీఆర్ఎస్ జెండా పండుగ**

**ఉద్ఘాటించిన జిల్లా ఇంచార్జ్**

**డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్**

ఇనుగుర్తి, జూన్ 22, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న ఏకైక ప్రత్యామ్నాయ శక్తి తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) మాత్రమేనని ఆ పార్టీ మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ ఉద్ఘాటించారు. పార్టీ జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా ఇనుగుర్తి మండల కేంద్రంలో టీఆర్ఎస్ జెండాను ఆయన ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులు బానోత్ కిషన్



నాయక్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకుముందు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి పార్టీ శ్రేణులు, యువత, మహిళలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.. కవితమ్మ నాయకత్వంలో ఒకవైపు సంస్థాగతంగా పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేస్తూనే, మరోవైపు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్ష పాత్రను టీఆర్ఎస్ పార్టీనే సమర్థవంతంగా పోషిస్తోందని ఆయన అన్నారు. ప్రజల ఆశీర్వాదం, అండదండలతో రాబోయే రోజుల్లో తమ పాంచజన్య సూత్రాలతో అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ జెండా పండుగ కార్యక్రమంలో మహబూబాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ గండ సిరి వేణు, పార్టీ జిల్లా నాయకులు సంగెం హర్షిత్, మహిళా నాయకులు సట్ల శోభారాణి, సట్ల జ్యోతి, మండల యువ నాయకులు చీదురు హరీష్, రాజేష్ గౌడ్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

**యువత అప్రమత్తంగా ఉండాలి**

**ఇనుగుర్తి ప్రభుత్వ ఉన్నత**

**పాఠశాలలో పోలీసుల**

**అవగాహన సదస్సు ..**

**మాదకద్రవ్యాల సమాచారం ఇస్తే**

**వివరాలు గోప్యం: ఎస్సై కరుణాకర్**

ఇనుగుర్తి, జూన్ 22, ప్రభాతవార్త:

మాదకద్రవ్యాల మహమ్మారి బారి నుంచి యువతను, విద్యార్థులను రక్షి ంచడమే లక్ష్ ్యంగా ఇనుగుర్తి పోలీసులు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. జూన్ 26న ఖీఅంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్స వంఖీ (ఇంటర్నేషనల్ డే ఎగైనెస్ట్ డ్రగ్ అబ్యూజ్ అండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్) జరుపుకోనున్న నేపథ్యంలో.. సోమవారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత



పాఠశాలలో (హైస్కూల్) విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇనుగుర్తి సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) కరుణాకర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలనపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కరుణాకర్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తుగా మారాల్సి న యువత, విద్యార్థులు క్షణికావేశంలో, స్నేహితుల ఒత్తిడితో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలైతే వారి భవిష్యత్తు అంధకారంగా మారుతుందన్నారు. అమూల్యమైన జీవితాలు నాశనం కావడమే కాకుండా, వారిపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డున పడి ఛిన్నాభిన్నమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక అనర్థాలపై కేవలం తాము తెలుసుకోవడమే కాకుండా.. తమ ఇరుగుపొరుగు, స్నేహితులు, పెద్దలకు సైతం వివరించి చైతన్యం తీసుకురావాల్సి న బాధ్యత విద్యార్థులపైనే ఉందని ఆయన పిలుపునిచ్చారు. మండల పరిధిలో గ్రామాల్లో ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలను అక్రమంగా సాగు చేసినా, రవాణా చేసినా, విక్రయించినా, లేదా గుట్టుచప్పుడు కాకుండా వినియోగిస్తున్నట్లు దృష్టికి వచ్చినా తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. డ్రగ్స్ కు సంబంధించిన ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా కేటాయించిన టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు డయల్ చేసి నిర్భయంగా సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అమ్మ యాకయ్య, స్టాఫ్ సెక్రటరీ సమ్మిరెడ్డి, ఉపాధ్యాయ బృందం యాదగిరి, ప్రవీణ్, నారాయణ, దేవేందర్, ఉప్పలయ్య, యాకయ్యలతో పాటు ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాల జర్నలిస్టుల సంఘానికి అండగా ఉంటా

**టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా**

**అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్**

**దళిత జర్నలిస్టుల సంక్షేమానికి**

**ప్రభుత్వాలు కృషి చేయాలి**

**మాల జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా**

**అధ్యక్షుడు చంద శ్రీనివాస్**

**ఇనుగుర్తిలో ఘనంగా టీఎంజేఏ**

**తృతీయ వార్షికోత్సవ సభ**

ఇనుగుర్తి, జూన్ 22, ప్రభాతవార్త:

జర్నలిస్టులు సమాజ హితం కోసం పనిచేయాలని, ప్రజా సమస్యలను వెలికితీసి వారికి ప్రయోజనకరంగా ఉండేలా నిబద్ధతతో పనిచేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ అన్నారు. సోమవారం నాడు తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్ (టీఎంజేఏ) తృతీయ మహాసభ సమావేశాన్ని ఇనుగుర్తి మండల కేంద్రంలో జిల్లా అధికార ప్రతినిధులు దార్ల భాస్కర్, ఎలమద్ది



ప్రభాకర్, బేతమల్ల మధు ల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీనివాస్ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా పెద్ద బస్టాండ్ సెంటర్ లోని అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చిత్తనూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిజం దారి తప్పుతుందని, పార్టీలకు, కులాలకు, వ్యక్తులకి అనుకూలంగా జర్నలిస్టులు మారుతూ వార్తలను చిత్రీకరించే విధానం పలు వివాదాలకు దారి తీస్తుందని, జర్నలిస్టులు సమాజ హితం, ప్రజా ప్రయోజనాలే కేంద్రంగా పని చేయాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మంచి లక్ష్ ్యంతో సంఘాన్ని బలోపేతం చేసుకుంటూ.. జర్నలిస్టుల సంక్షేమం కోసం ముందుకు పోవాలన్నారు. అనంతరం.. టీఎంజేఏ జిల్లా అధ్యక్షుడు చంద శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు దళిత జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలని, ప్రభుత్వ పరంగా అభివృద్ధి సంక్షేమ పథకాలలో జర్నలిస్టులను అర్హులుగా చేర్చాలన్నారు. మాల జర్నలిస్టుల అసోసియేషన్ ను బలోపేతం చేయడమే లక్ష్ ్యంగా ముందుకు పోతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సంఘాన్ని విస్తరించనున్నట్లు తెలిపారు. ఇటీవలే జర్నలిస్ట్ అసోసియేషన్ నుండి మొద్దులగూడెం సర్పంచ్ గా ఎన్నికైన ప్రవీణ్ ను, ఇతర ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అతిథులు అశోద భాస్కర్, ఇనుగుర్తి మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి, బేతమల్ల చంద్రయ్య, బీఎస్పీ రాష్ట్ర నాయకులు దార్ల శివరాజ్, చిట్టిమల్ల మహేష్, ఎనమల్ల రాకేష్, పప్పుల వెంకన్న, సూర్య దినపత్రిక ఇంచార్జి రమేష్, లయన్స్ క్లబ్ కేసముద్రం అధ్యక్షుడు మామిడి అశోక్, గంజి వీరేందర్ రెడ్డి, చిన్నాల కట్టయ్య, జిల్లా అధికార ప్రతినిధి దార్ల భాస్కర్, పప్పుల వెంకన్న (108), పప్పుల వెంకన్న, ఎలమద్ది ప్రభాకర్, బేతమల్ల మధు, చీదురు రాము, గులగట్టు దాసు, జర్నలిస్టులు గండు రమేష్, గాదుదుల గణేష్, నాయకులు బేతమల్ల మనోజ్, అసోసియేషన్ నాయకులు గండమాల రోషయ్య, బేతమల్ల అశోక్, పెరుమాండ్ల రమేష్, గుండాల భిక్షం, కోశాధికారి సంద అనిల్, కొప్పుల శ్రీనివాస్, గాజుల రవి, నాగెల్లి ముఖేష్, చిట్టిమల్ల అశోక్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## నానో యూరియాతో అధిక ఉపయోగం

**ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి**

నరసింహుల పేట జూన్ 22 ప్రభాత వార్త



రైతులకు నానో యూరియాతో అధిక ఉపయోగం ఉంటుందని ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి రైతులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు యాప్ ద్వారా యూరియా పంపిణీ విధానాన్ని పరిశీలించి అనంతరం రైతులతో మాట్లాడుతూ మొదటిలో రైతులు యూరియా కోసం యాప్ ఉపయోగించడంలో కొత్త ఇబ్బంది ఎదుర్కొన్నప్పటికీ ఈ యాప్ ద్వారా రైతులు యూరియా కోసం ఎలాంటి ఇబ్బంది లేకుండా అందుతుందని అన్నారు రైతులు యూరియా వాడకాన్ని క్రమంగా తగ్గించి నానో యూరియా అలవాటు పడాలని దానితో రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉపయోగం ఉంటుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెదమాముల యాకయ్య ఏవో వినయ్ కుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలి

నరసింహుల పేట జూన్ 22 ప్రభాతవార్త



పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని మండల వైద్య అధికారి డాక్టర్ కవిత అన్నారు. సోమవారం మండలంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో విధులు నిర్వహిస్తున్న కుకింగ్ వర్కర్లకు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 42 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కె పి డి ఎం ఓ వెంకన్న ఎంఈఓ రామ్మోహనావు కేజీబీ ప్రిన్సిపాల్ స్వప్న హెచ్ వి సుజాత అన్వేష్ కళ్యాణి సునీత సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయం

**సర్పంచ్ రఘు**

నరసింహుల పేట జూన్ 22 ప్రభాతవార్త

ప్రగతి సేవాసమితి స్వచ్ఛంద సేవా సంస్థ సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయం అని పెద్ద నాగారం సర్పంచ్ మండల రఘు అన్నారు. సోమవారం అందత్వం నిర్మాణంలో భాగంగా ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాను సహకారంతో వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహిస్తూ కంటి ఆపరేషన్ అవసరం ఉన్న వారిని గుర్తించి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించడం చాలా గొప్ప విషయమని వారి అభినందించారు ఈ కార్యక్రమంలో శంకర్ కంటి ఆసుపత్రి డాక్టర్ సుప్రియ రాజు నరసింహుల పేట మండల కోఆర్డినేటర్ కొత్త ఎల్లయ్య కొరివి మండల కోఆర్డినేటర్ అజయ్ పగిడిపల్లి మాధవి మందుల సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు,గ్రామీణ,కార్మికుల్లో,వడదెబ్బ(హీట్‌స్ట్రోక్)నివారణపై అవగాహన



కాజీపేట్ మండల్ జూన్22(ప్రభాతవార్త)
సన్‌షీల్డ్ ప్రాజెక్ట్‌ను మిచిగన్ విశ్వవిద్యాలయంలో ప్రీమెడికల్ విద్యను అభ్యసిస్తున్న కట్కూరి.హంసిని,నిర్వహించారు. తెలంగాణలోని రైతులు గ్రామీణ,కార్మికుల్లో,వడదెబ్బ(హీట్‌స్ట్రోక్)నివారణపై అవగాహన కల్పించడం దాని ప్రభావాన్ని తగ్గించడం ఈ లాభాపేక్షలేని ప్రాజెక్ట్ యొక్క ప్రధాన లక్ష్యం.ఈ ప్రాజెక్ట్ ఇప్పటివరకు 5 కంటే ఎక్కువ గ్రామాల్లో అవగాహన శిబిరాలను నిర్వహించి,250 కంటే ఎక్కువ నివారణ కిట్లను పంపిణీ చేసింది. ప్రతి కిట్‌లో ఎండ నుంచి రక్షించే టోపీ, ఓఆర్ఎస్(ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్)ప్యాకెట్లు నీటిని చల్లగా ఉంచే కూలింగ్ వాటర్ బాటిల్ ఉన్నాయి.తెలిపారు.

## పాఠశాల విద్యార్థు లఅల్పాహారంలో మిల్లెట్స్ పదార్థాలు చేర్చటం శుభపరిణామం



కాజీపేట్ మండల్ జూన్22(ప్రభాతవార్త)
తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహార మెనూలో మిల్లెట్స్ పదార్థాలు అందించడం,అభినందనీయమైన నిర్ణయమని మిల్లెట్స్ ప్రమోటర్ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు.సోమవారం గవర్నమెంట్ హై స్కూల్, కాజీపేట జాగీర్‌లో నిర్వహించిన ఐ లవ్ రీడింగ్ఐ లైక్ లైబ్రరీ కార్యక్రమానికి హాజరై గ్రంథాలయానికి పుస్తకాలు విరాళాలుగా ఇచ్చిన ఆయన విద్యార్థులకు అందించిన రాగి ఇడ్లీ అల్పాహారాన్ని రుచి చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయ నమాట్లాడుతూ,రాగి వంటి మిల్లెట్స్‌తో తయారైన ఆహారం పోషక విలువలు అధికంగా కలిగి ఉండటంతో పాటు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి దోహదపడుతుందని తెలిపారు. చిన్ననాటి నుంచే విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పెంపొందించడం ఎంతోఅవసరమన్నారు.ఇలాంటి పోషకాహారాన్ని విద్యార్థులకు అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మిల్లెట్స్‌లో ఫైబర్, ఖనిజాలు,విటమిన్లు సమృద్ధిగా ఉండటంతో ఆరోగ్య రక్షణకు ఎంతోఉపయోగపడతాయని"చిరుధాన్యాలు ఆరోగ్యానికి వరధాన్యాలు"అనిపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వామి,ఫిజికల్ డైరెక్టర్ సతీష్, యూత్ ఫర్ సేవ కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ప్రీప్రైమరీ, పీఎంఎస్ ఈ కేంద్రాల విలీన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి



**గోవిందరావుపేట, ప్రభాతవార్త** ప్రీప్రైమరీ, పీఎంఎస్ఈ కేంద్రాల విలీన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి కె సమ్మక్క డిమాండ్ చేశారు. సోమవారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ముందు అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రీప్రైమరీ విలీనాన్ని రద్దు చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సోమ మల్లారెడ్డి తాడ్వాయి ప్రాజెక్టు అధ్యక్షురాలు పద్మారాణి. గోవిందరావుపేట సెక్టార్ అధ్యక్షురాలు ఎన్ ధనలక్ష్మి పసర సెక్టార్ బాధ్యులు భాగ్యమ్మ పి శాంత సిహెచ్ దీప అరుంధతి మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేకు ఓటర్లు సహకరించాలి


గూడూరు జూన్ 22 ప్రభాతవార్త
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా మండలంలో ఈనెల 25 నుండి బిఎల్ఓలు, బిఎల్ఏలు నిర్వహించనున్న ఇంటింటి సర్వేకు ఓటర్లు తగిన విధంగా సహకరించాలని గూడూరు తహసిల్దార్ నాగభవాని విజ్ఞప్తి చేశారు. మీ సర్వే కార్యక్రమం జులై 24 వరకు కొనసాగుతుందని, ఇందులో భాగంగా బిఎల్ఓలు, బిఎల్ఏలు ఇంటింటికి తిరిగి ఓటర్లకు ఎనుమురేషన్ ఫామ్స్ ను అందించి వాటి ద్వారా ఓటర్ల సమాచారాన్ని సేకరించి ఆ సమాచారం అంతా ఆన్లైన్లో పొందుపరచడం జరుగుతుందని తెలిపారు. జూలై 24తో ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత జులై 31న ఓటర్ల జాబితా ముసాయిదాను పబ్లిష్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వే సందర్భంగా ఎలక్షన్ కమిషన్ ద్వారా నిర్ధారించబడిన 12 ధ్రువీకరణ పత్రాలలో ఏదైనా ఒకటి అవసరమైతే అందజేయాలని తెలిపారు. ఆధార్ కార్డు నెంబర్ కేవలం చిరునామాలు నిర్ధారించడానికి మాత్రమేనని స్పష్టం చేశారు. మండల ఓటర్లందరూ ఎటువంటి తప్పులు లేకుండా తమ పరిధిలోని పోలింగ్ కేంద్రం ఓటర్ల జాబితా తయారికి సహకరించాలని తహసిల్దార్ కోరారు.

## ఖాజీపేట్ మండలం రైతు వేదికలో విత్తన మేళా

కాజీపేట్ మండల్ జూన్22(ప్రభాతవార్త)
ఖాజీపేట్ మండలంలోని రైతులకు నాణ్యమైన విత్తనాలు,అందుబాటులో ఉంచేందుకు ఈ మేళాలో రైతులకుప్రభుత్వంసూచించినసన్న,రకం, వరి, విత్తనాలు, పప్పు ధాన్యాలు,అలాగే నానో యూరియా వంటి ఆధునిక ఎరువులు అందుబాటులో ఉంటాయి.ఖాజీపేట్ మండల రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమకు అవసరమైన,విత్తనాలు,ఎరువులు కొనుగోలు చేసుకోవాలని ఖాజీపేట్ మండల వ్యవసాయ శాఖ,అధికారి, కోరారు.స్థలం,రైతు వేదిక కడిపికొండ తేదీలు,23062026 నుండి 30 062026 వరకు రైతు వేదికలో ప్రత్యేక విత్తన మేళా నిర్వహించబడుతుంది.అని తెలిపారు

## టేకులగూడెంలో నూతనంగా ఎరువుల దుకాణం

కాజీపేట్ మండల్ జూన్22(ప్రభాతవార్త)



కాజీపేట్ దర్గా సొసైటీ తరుపున టేకులగూడెం నూతన ఎరువుల దుకాణం,ప్రారంభించారు.సోమిడి, మడికొండ,టేకులగూడెం రైతులకు,అందు బాటులో,ఉండేలా,ప్రారంభించమని,పీఏసీయస్,డైరెక్టర్,లింగం.నరేందర్,అ న్నారు.ఈ కార్యక్రమంలో సీఈఓ,జ్ఞానేశ్వర్ రెడ్డి, ఇంచార్జి, జూలూరి.రాజు రైతులు పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్,మహేష్ కుమార్ గౌడ్ ని ఘనస్వాగతం పలికిన,ఎమ్మెల్యే,కెఆర్.నాగరాజు



కాజీపేట్ మండల్ జూన్22(ప్రభాతవార్త)
తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ హన్మకొండలో జరిగే ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా సవరణ అవగాహన కార్యక్రమమని విచ్చేస్తున్న సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి, కేఆర్.నాగరాజు మడికొండలో గజమాలతో స్వాగతం పలికి,శాలువాలు కప్పి ఆహ్వానిం చారు.అనంతరం హన్మకొండ హంటర్ రోడ్ లోని డి కన్వెన్షన్ హాలో జరిగిన బిఎల్ఏ శిక్షణ,కార్య కమంలో,మంత్ర ులు,ఎమ్మెల్యేలు ,ప్రజా,ప్రతినిధులులతో కలిసి పాల్గొన్నారు.

## రైతు వేదికలలో విత్తన మేళా

గంగారం జూన్ 22,ప్రభాతవార్త
ఈ నెల 23 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు గంగారం మండలం లోని, గంగారం కోమట్లగూడెం, మద్రిగూడెం,పునుగొండ్ల రైతు వేదికలో విత్తన మేళా ఉంటుంది అని,సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో, ఏ ఓ, వేణు యాదవ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విత్తన మేళా లో 7 రకాల సన్న వడ్లు, బిపిటి 5204, ఆర్ఎన్ఆర్ 15048, జై శ్రీరామ్, హెచ్ఎంటి సోన, కె ఎన్ఎం 1638, కెఎన్ఎం 7715, వరంగల్ 44/సిద్ధి,పప్పు దినుసులు పెసర్లు, కందులు, మినుములు, నూనె గింజలు,కూరగాయల విత్తనాలు నానో యూరియా,నానో డి. ఏ.పి లు లభ్యమవుతాయని మండలం లోని రైతు సోదరులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మండల ప్రజలను కోరారు

## ఐటిడిఏ పిఓ ను కలిసిన సర్పంచ్ లు

గంగారం జూన్ 22,ప్రభాతవార్త




ఏటూరునాగారం ఐటి డిఏ పిఓ లెనిన్ వత్సల్ తోప్పో ను సోమవారం, ఏటూరు నగరం ఆయన కార్యాలయం లో గంగారం మండల సర్పంచ్ లు మర్యాదపూర్వకంగా కలిసి,మండల పరిధిలో ఉన్న పాఠశాలల ను తనిఖీ చేస్తూ పాఠశాలల ను అభివృద్ధి చేయాలని గంగారం గ్రామం లో రైతులు చేలుకల్లో వెళ్ళడానికి వాగు పై బ్రిడ్జి నిర్మాణం చేయాలనీ రైతులకు వ్యవసాయం చేయుటకు బోర్లు మంజూరి చేయాలనీ పలు అభివృద్ధి కార్యమాలు చేపట్టాలని పిఓ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు, జెజ్జరి రాము ప్రధానకార్యదర్శి బచ్చల లక్ష్మణ్ రావు,మడగూడెం సర్పంచ్, ఈసం సురేష్, తిరుమగండి సర్పంచ్, తాటి కృష్ణారావు పాల్గొన్నారు

## ప్రమాదవశత్తు విద్యుత్ వైర్ తగిలి వ్యక్తికి తీవ్రమైన గాయం

కేసముద్రం ,జూన్ 22 ప్రభాతవార్త...
.. ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్ తగిలి ఓ వ్యక్తికి తీవ్రమైన గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానికులు తెలిపిన కథనం ప్రకారం కేసముద్రం మండలం నారాయణపురం గ్రామ పంచాయతీ శివారు లోని బోడగుట్ట తండాలో గుగులోత్ యాకూబ్(32) అనే వ్యక్తి కి విద్యుత్ వైర్లు తగిలి విద్యుత్ శాక్ కు గురయ్యి పరిస్థితి విషమంగ మారింది ఆదివారం 12కేవీ వైర్లు తెగి పడితే విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చిన నిర్లక్ష్యంగా వ్యవహరించండతో సోమవారం తన సొంత చేనులో విత్తనాలకు మీరు పారిస్తున్న తరుణంలో రైతుకు విద్యుత్ తీగలు తగిలి షాక్ కుగురయ్యారని... అధికారుల నిర్లక్ష్యం వలన ఓ నిండు ప్రాణం అయోమయ పరిస్థితిలో విషమించడంతో అంబులెన్స్ లో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. దీనిపై విద్యుత్ అధికారులను వివరణ కోరగా మాకు ఎలాంటి సమాచారం అందజేయలేదని విద్యుత్ పార్ట్ సర్క్యూటివ్ అయిన క్రమంలో స్థానికులు సమాచారం అందించడంతో వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరిగిందని పేర్కొన్నారు.

## ప్రీ ప్రైమరీ స్కూల్స్ ఉపయోగించుకోవాలి

గూడూరు, జూన్ 22, ప్రభాతవార్త



మండలంలో నిర్వహిస్తున్న ప్రీ ప్రైమరీ పాఠశాలలను విద్యార్థుల తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని మండల విద్యాధికారి అడెపు సుజాత కోరారు. గూడూరు లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రీ ప్రైమరీ పాఠశాలను సోమవారం ఎంఈఓ ప్రారంభించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండలంలోని 5 పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ పాఠశాలలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే లక్ష్యంతో ఈ ప్రైమరీ పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు. మూడేళ్ల వయసు నుండి ఐదేళ్ల లోపు వయసు ఉన్న పిల్లలను ఈ ప్రీ ప్రైమరీ పాఠశాలలకు పంపించాలని కోరారు. గూడూరు పాఠశాలలో నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాముడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం

**ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ సంకీర్త్**

**ప్రజా దివాస్ లో 18 ఫిర్యాదుల స్వీకరణ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 18 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించు కోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

# డిటిఓ మరణం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



సోమవారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో అతివేగంగా వచ్చిన బొగ్గు లారీ ఘణపురం మండలం చెల్పూర్ శివారులోనిల్ ఆర్టిఓ కార్యాలయం వద్ద జరిగిన దుర్ఘటనలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకన్న మరణించడం పట్ల రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై మంత్రి హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు ఫోన్ చేసి ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటన ఎంతో విషాదకరమని పేర్కొంటూ, మరణించిన అధికారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రహదారి భద్రతపై నెల రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమాలలో వెంకన్న చాలా చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. విధులు నిర్వర్తిస్తూ ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని మంత్రి పేర్కొన్నారు. ఈ ఘటనపై తగిన విచారణ జరిపి, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మరణించిన వెంకన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా రవాణా శాఖ అధికారి వెంకన్న లారీ ప్రమాదంలో మరణించడం పట్ల జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ సంతాపం తెలిపారు. సోమవారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో రవాణాశాఖ కార్యాలయం వద్ద జరిగిన దుర్ఘటనలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకన్న మరణించటం చాలా బాధాకరమని అన్నారు. ప్రధాన ఆసుపత్రిలో ఉంచిన వెంకన్న పార్థివ దేహాన్ని దర్శించిన కలెక్టర్ భావోద్వేగానికి గురయ్యారు. సాధారణ బదిలీలలో భాగంగా జగిత్యాల జిల్లా నుండి ఇటీవల మన జిల్లాకు బదిలీపై వచ్చిన వెంకన్న విధుల నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన అధికారిగా గుర్తింపు పొందారని తెలిపారు. అలాంటి నిబద్ధత కలిగిన అధికారిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. వెంకన్న మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లాకు చెందిన వ్యక్తి అని, 2012లో రవాణా శాఖలో ఏఎంవిఐగా ఉద్యోగం సాధించారని తెలిపారు. ప్రమాదంలో మరణించిన వెంకన్నకు భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. ప్రభుత్వం తరఫున కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో వెంకన్న సంతాప సభ నిర్వహించి వెంకన్న చిత్రపటానికి పూల మాలలు వేసి 2 నిమిషాలు మోనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్ఓ వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా అదనపు కలెక్టర్**

**పడాల అశోక్ కుమార్**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వర్షాలు, వరదల సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపైరెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, వైద్య, విద్యుత్, పంచాయతీ రాజ్, మున్సిపల్, వ్యవసాయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అన్ని శాఖల అధికారులు విపత్తుల సమయంలో సమన్వయంతో పనిచేయడం అత్యంత కీలకమని తెలిపారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న గ్రామాలను గుర్తించి అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంచాలని చెప్పారు. వర్షాల సమయంలో చెరువులు, వాగులు, కాలువలు నిండి పొంగే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం లేకుండా నీటిలోకి వెళ్లవద్దని సూచించారు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి రవాణా నియంత్రణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అలాగే అంతరాయం లేకుండా సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్య శాఖ అధికారులు అవసరమైన ఔషధాలు, అత్యవసర సేవలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధుల వ్యక్తుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రజలు వర్షాల సమయంలో అత్యవసర పరిస్థితుల్లో జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలని, ప్రభుత్వ సూచనలు పాటించాలని ఆయన తెలిపారు. విపత్తులు ఏ సమయంలో సంభవించే అవకాశమున్నందున యంత్రాంగం అన్ని వేళల్లో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జిల్లా యంత్రాంగం అసాంతం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ముందస్తుగా పరిశీలించి రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ మున్సిపల్ అధికారులు సీజనల్ వ్యాధులు నియంత్రణకు దోమల వ్యాప్తి నిరోధానికి చర్యలు చేపట్టాలని సూచించారువర్షాలు వరదల సమయంలో పశువులను మేతకు వదలకుండా ఎత్తైన ప్రదేశాలలో ఉంచాలని సూచించారు. వర్షాలు వరదలు పొంగుతున్న సమయంలో రైతులు పొలాలకు వెళ్లకుండా అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్ఓ వసంతకుమారి, కాటారం ఆర్డీవో రవీందర్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, పంచాయతి రాజ్, విద్యుత్, వ్యవసాయ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పశు సంవర్ధక, అగ్నిమాపక, సక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ధరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్**

మహబూబాబాద్ టౌన్, జూన్22, ప్రభాతవార్త:



ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్, ఇంచార్జ్ అధనపు కలెక్టర్ పురుషోత్తం లతో కలసి ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూసమస్యలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పెన్షన్లు, పంచాయతీరాజ్, మున్సిపల్ సంబందిత శాఖలపై అధికంగా ధరఖాస్తులు వస్తున్నాయన్నారు. ప్రజలకు వేగంగా సత్వర సేవలను అందించాలనే ప్రధాన లక్ష్యంతో పారదర్శకంగా ధరఖాస్తులను ఆన్‌లైన్ చేసి విభాగాల వారిగా సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 172ధరఖాస్తులు రాగా వాటి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేసినట్లు తెలిపారు. ఈ ప్రజావాణిలో మధుసూదనరాజు, నితీష్, విజయచంద్ర, డాక్టర్ కిరణ్‌కుమార్, దేశిరాంనాయక్, శ్రీనివాసరావు, రవిరాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

వరంగల్ క్రైం జూన్ 22 ప్రభాతవార్త



అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (గిబివితితీ) సమన్వయంతో వేలేరు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ జూనియర్ కళాశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేలేరు ఎస్ఐ ఎ సురేష్, పోలీసు సిబ్బంది విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రభావాలపై వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులతో "మాదకద్రవ్యాలను ఉపయోగించబోమని, ఇతరులను కూడా వాటి నుంచి దూరంగా ఉండేలా చైతన్యపరుస్తామని" ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సంతకాల సేకరణ (సిగ్నేచర్ క్యాంపెయిన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. గొల్ల కిష్టంపల్లి గ్రామ సర్పంచ్ బత్తుల శ్రీనివాస్ పోలీసు సిబ్బంది, కస్తూరిబా గాంధీ జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ప్రహరీ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద స్థలాన్ని సందర్శించిన ఈస్ట్ జోన్ డిసిపి మమ్నూర్ ఏసీపీ

ప్రభాతవార్త పర్వతగిరి:



వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రం లో ఆదివారం రోజున మోడల్ స్కూల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాద స్థలాన్ని సందర్శించారు. ప్రమాద స్థలాని క్షుణ్ణంగా పరిశించి సంఘటనకు దారితీసిన కారణాలను విశ్లేషించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా రోడ్డు భద్రత మరియు నివారణ చర్యలకు సంబంధించిన తగు సూచనలు చేశారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఎంసెట్ కౌన్సిలింగ్ ప్రారంభం

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 22 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2026–27 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఎంసెట్ (ఇంజనీరింగ్, వ్యవసాయం, ఫార్మసీ) ప్రవేశాల సర్టిఫికెట్ వెరిఫికేషన్ కౌన్సిలింగ్ సోమవారం ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఎంసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు ఈనెల 26వరకు కళాశాలలో కౌన్సిలింగ్ సేవలు అందుబాటులో ఉంటాయి. కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరిజ్యోతి ప్రారంభించి, తొలివిద్యార్థికి సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తిచేసి కౌన్సిలింగ్ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, అవసరమైన పత్రాలతో నిర్ణీత తేదీల్లో హాజరై కౌన్సిలింగ్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, అధ్యాపకులు సుధీర్, పుల్ల రమేష్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజనీతిశాస్త్ర పాఠ్యప్రణాళిక అధ్యక్షుడిగా డాక్టర్ వీరస్వామి

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 22 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ పొలిటికల్ సైన్స్ పాఠ్యప్రణాళిక అధ్యక్షుడిగా డా. కే. వీరస్వామి నియామకం కాకతీయ విశ్వవిద్యాలయ పొలిటికల్‌సైన్స్ విభాగ పాఠ్యప్రణాళిక (బోర్డ్ ఆఫ్ స్టడీస్) అధ్యక్షుడిగా విభాగ ఒప్పంద అధ్యాపకులు డా. కే. వీరస్వామిని నియమిస్తూ, వైస్‌ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుత అధ్యక్షుడు డా. జి. కృష్ణయ్య నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా డా. వీరస్వామికి విశ్వవిద్యాలయ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 22 ప్రభాతవార్త :




కాకతీయ విశ్వవిద్యాలయం రాజనీతిశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పీజీ విద్యార్థులకు వీడ్కోలుసభ విభాగాధిపతి డాక్టర్ కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణ, అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు. రాజనీతిశాస్త్రం ప్రజాస్వామ్య విలువల పరిరక్షణతోపాటు సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగ అధ్యాపకులు, పరిశోధకులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్ డీ కొని ఆర్టీవో వెంకన్న మృతి

గణపురం, జూన్ 22, ప్రభాతవార్త,



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ లోని ఆర్టీవో కార్యాలయం ఎదుట సోమవారం ఉదయం ఘోర రోడ్ ప్రమాదం జరిగింది. విధి నిర్వహణలో ఉన్న ఆర్టీవో వెంకన్నను ఇసుక టిప్పర్ డీ కొని అక్కడికక్కడే మృతిచెందారు. వివరాల్లోకి వెళ్తే, చెల్పూర్ ఆర్టీవో కార్యాలయం ముందు ఇసుక లారీలను తనకి చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఓ లారీ టిప్పర్ ఆర్టీవో వెంకన్న పై నుంచి వెళ్లింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వెంకన్న సంఘటన స్థలంలోనే ప్రాణాలను కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, రవాణాశాఖ అధికారులు హుటాహుటిన సంఘటనను చేరుకొని మృతుదేహాన్ని భూపాలపల్లి ఏరియా 8ఆసుపత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే అధికారిగా గుర్తింపు పొందిన వెంకన్న మృతి పట్ల జిల్లా యంత్రాంగం, రవాణాశాఖ సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆర్టీవో కార్యాలయంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా , వెంకన్న కేవలం 15 రోజుల క్రితమే ఆర్టీవో గా బదిలీ పై ఈ ప్రాంతానికి వచ్చినట్లు సమాచారం. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో పాటు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, శాసనమండలి నేత సిరికొండ మధుసూదనాచారి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ పలువురు ఉన్నతాధికారులు, వెంకన్న మృతి పై సంతాపం వ్యక్తం చేశారు. కానీ బి ఆర్ యస్ మాజీ మంత్రి హరీష్ రావు మాత్రం ఇది ముమ్మాటికి కావాలని చేసిన రాజకీయ హత్యేనని వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్ళితే భూపాలపల్లి బొగ్గు రావణతో పాటు ఇసుక దందా అడ్డు అదుపు లేకుండా జోరుగా సాగుతుందని వారి అక్రమ రవాణా దందా ను అడ్డుకున్నందుకు సిన్సియర్ గా విధులు విర్వర్తించుతున్న ఆర్టీవో వెంకన్న తప్పించేందుకే అతన్ని లారీతో గుద్ది చంపేశారని హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.

## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం పట్ల ఖండన

భూపాలపల్లి, జూన్ 22, ప్రభాతవార్త

భూపాలపల్లిలో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో జిల్లా రవాణా అధికారి మరణించిన సంఘటన అత్యంత విషాదకరమైనది. అయితే ఈ ప్రమాదానికి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కు సంబంధం ఉందని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం, నిరాధారమైనది మరియు తప్పుడు ఆరోపణల ఆధారంగా జరుగుతున్న ఫేక్ న్యూస్ మాత్రమే అని భూపాలపల్లి ఏరియా సింగరేణి యాజమాన్యం సోమవారం సాయంత్రం విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ ప్రమాదానికి సంబంధించి వాస్తవాలను తెలియజేయడానికి ఈ క్రింది వివరాలను వెల్లడిస్తున్నాము. ప్రమాదానికి గురైన వాహనానికి సింగరేణి సంస్థ యొక్క కార్యకలాపాలతో, సిబ్బందితో లేదా రవాణా వ్యవస్థతో ఎటువంటి సంబంధం లేదు. ప్రమాదానికి కారణమైన లారీ రిజిస్ట్రేషన్ నంబర్ టీఎస్ 22 టి 2687, ఇది తాడిచెర్ల నుండి చెల్పూర్‌లోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కు బొగ్గును రవాణా చేస్తోంది. ఈ వాహనం సింగరేణి సంస్థకు సంబంధించినది కాదు. సింగరేణి సంస్థ ఎల్లప్పుడూ అత్యున్నత భద్రతా ప్రమాణాలను మరియు నిబంధనలను పాటిస్తుంది. ఈ విషాదకర సంఘటనను సింగరేణి సంస్థతో ముడిపెడుతూ సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలతో ఫేక్ న్యూస్ ప్రచారం చేయడం అత్యంత ఖండనీయం. ప్రజలు మరియు మీడియా ప్రతినిధులు ధృవీకరించబడిన సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని, అసత్య ప్రచారాలను నమ్మవద్దని సింగరేణి యాజమాన్యం విజ్ఞప్తి చేస్తుందని వివరించారు.

## డ్రోన్ టెక్నీషియన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జీఎం

భూపాలపల్లి, జూన్ 22, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో డ్రోన్ టెక్నీషియన్ కోర్సు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో డ్రోన్ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. పరిశ్రమలు, గనులు, వ్యవసాయం, భద్రత, సర్వేలు, విపత్తు నిర్వహణ తదితర రంగాల్లో డ్రోన్ల వినియోగం రోజురోజుకు పెరుగుతోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో డ్రోన్ టెక్నీషియన్లకు మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని, శిక్షణ తీసుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. డ్రోన్‌ల నిర్వహణ, మరమ్మతులు, సాంకేతిక అంశాలు, భద్రతా ప్రమాణాలపై ఈ శిక్షణలో సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిక్షణ ద్వారా యువతలో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలను విస్తరించడమే సింగరేణి సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డీజీఎం (క్వాలిటీ) కృష్ణ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యామ్ సుందర్ , విటిసి మేనేజర్ నజీర్ , అసిస్టెంట్ మేనేజర్ మహేశ్ ,ట్రైనర్ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టీషర్టుల పంపిణీ...

### డిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ మడక మధు దాతృత్వం...

### పెద్దంపేట, రాపల్లికోట పాఠశాలల్లో ఆనందోత్సాహాలు...

మహదేవపూర్, జూన్ 22, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలంలోని ఎం.పి.పి.ఎస్ పెద్దంపేట మరియు ఎం.పి.పి.ఎస్ రాపల్లికోట ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు డి.టి.ఎఫ్. జిల్లా కౌన్సిలర్ మడక మధు తన సొంత ఖర్చులతో టీషర్టులను అందజేశారు. పెద్దంపేట పాఠశాలలో జరిగిన పంపిణీ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బీసుల లావణ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు టీషర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మడక మధు విద్యార్థుల కోసం చేస్తున్న సేవలు అభినందనీయమని, ఆయన దాతృత్వం ఇతరులకు ఆదర్శమని కొనియాడారు. డి.టి.ఎఫ్. జిల్లా కౌన్సిలర్ మడక మధు మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంచడానికే ఈ చిన్న ప్రయత్నం అని అన్నారు. ఒకే రంగు టీషర్ట్ వేసుకున్నప్పుడు పిల్లల మధ్య సమానత్వ భావన పెరుగుతుందన్నారు. చదువుతో పాటు పిల్లల వ్యక్తిత్వ వికాసానికి మేము ఎప్పుడూ తోడుగా ఉంటామన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని, మండలంలోని అన్ని పాఠశాలలకు విడతల వారీగా సహాయం అందిస్తాం అని తెలిపారు. డి.టి.ఎఫ్. భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మన తిరుపతి మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని పాలకవర్గం విద్యార్థుల చదువుకు ఎల్లప్పుడూ తోడ్పాటు అందించాలన్నారు. మడక మధు లాంటి వారి సహకారంతో పిల్లలకు మరింత మెరుగైన వాతావరణం కల్పించగలం అని అన్నారు. టీ షర్టులు అందుకున్న చిన్నారులు ఆనందంతో కేరింతలు కొడుతూ సంబరపడ్డారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మడక మధు సేవా దృక్పథాన్ని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మహదేవపూర్ మండల డీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు సాయికుమార్, రామమూర్తి, ఎం.పి.పి.ఎస్ పెద్దంపేట ప్రధానోపాధ్యాయులు బిక్షపతి, ఎం.పి.పి.ఎస్ రాపల్లికోట ప్రధానోపాధ్యాయురాలు యాస్మిన్, ఉపాధ్యాయులు రూప, మమత, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## ఫుడ్ సేఫ్టీ అధికారుల పేరిట నకిలీ కాల్స్

### జిల్లా ఆహార తనిఖీ అధికారి వరుణ్ రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఇటీవలి కాలంలో కొందరు కేటుగాళ్లు ఫుడ్ సేఫ్టీ అధికారులమంటూ హోటళ్లు, రెస్టారెంట్లు మరియు కిరాణా దుకాణాల యజమానులకు ఫోన్ కాల్స్ చేస్తూ బెదిరింపులకు, వసూళ్లకు పాల్పడుతున్నట్లు జిల్లా ఆహార తనిఖీ అధికారి వరుణ్ రెడ్డి వెల్లడించారు. ఇటువంటి మోసగాళ్ల పట్ల ప్రజలు మరియు వ్యాపార వర్గాలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా వరుణ్ రెడ్డి మాట్లాడుతూ..ఫుడ్ సేఫ్టీ విభాగానికి చెందిన ఏ అధికారి కానీ, సిబ్బంది కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యాపారులకు నేరుగా ఫోన్ కాల్స్ చేయరని స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులమంటూ ఫోన్ ద్వారా మిమ్మల్ని సంప్రదించి, డబ్బులు డిమాండ్ చేసినా లేదా బెదిరించినా అస్సలు నమ్మవద్దని ఆయన సూచించారు. ఇలాంటి అపరిచిత మరియు మోసపూరిత కాల్స్ వస్తే ఏమాత్రం భయపడకుండా, తక్షణమే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. ప్రజలంతా ఇలాంటి సైబర్ మరియు నకిలీ మోసాల పట్ల అవగాహనతో ఉండి, అప్రమత్తంగా వ్యవహరించడం ద్వారా నష్టపోకుండా జాగ్రత్తపడాలని ఆయన పిలుపునిచ్చారు.

